జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 26 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 49 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారతీయ టెక్కీలకు బిగ్ షాక్!

- అమెరికాలో హెచ్-1బి వీసాల జారీకి బ్రేక్?
- చట్ట సభల ముందుకు ప్రతిపాదన
- రూల్స్ కఠిన తరం చేయాలని బిల్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే లక్షలాది మంది విదేశీయులకు, ముఖ్యంగా భారతీయ ఐటీ నిపుణులకు భారీ షాక్ ఇచ్చే వార్త ఇది. మిగతా 12లో..

## మే 9న ప్రధాని మోడీ పర్యటన

రాష్ట్రంలో పలు ప్రాజక్టులకు ప్రారంభోత్సవాలు

హైదరాబాద్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు మిగతా 2లో..

# ఏరోస్పేస్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- ఇది రాష్ట్ర అభివృద్ధికి ఒక మైలురాయి
- ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతాం
- యువతకు నైపుణ్య శిక్షణపై దృష్టిపెట్టాం
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1
- జెండా ఊపి ప్రారంభించిన సిఎం రేవంత్






హైదరాబాద్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ప్రీ ఫైలట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. ఇండియాలోనే తొలి ప్రైవేట్ రాకెట్ గా రికార్డుకెక్కిన విక్రమ 1 రాకెట్‌ను ఫ్లాగ్ ఆఫ్ చేసి శ్రీహరి కోటకు పంపారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 ఏప్రిల్ 25న శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని స్కైరూట్ సంస్థను సందర్శించారు సీఎం. ఆ సంస్థ తయారు చేసిన భారత తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1 గురించి తెలుసుకున్నారు. స్కైరూట్ సంస్థలో రాకెట్ తయారీ, టెక్నాలజీ తదితర అంశాల గురించి చర్చించారు. మిగతా 12లో..



## చర్చలపై అనిశ్చితి..!?

- పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు విఫలం!
- ఇస్లామాబాద్ నుంచి ఇరాన్ ప్రతినిధి బృందం నిష్క్రమణ
- అమెరికా ప్రతినిధులతో భేటీ కాకుండానే..!
- తమ డిమాండ్ల జాబితాను ఇరాన్ అందజేత
- అమెరికా బృందాన్ని కలవడానికి నిరాకరణ

ఇస్లామాబాద్, ఏప్రిల్25(ప్రజాజ్యోతి): ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పాకిస్థాన్ పర్యటనను ముగించుకుని శనివారం ఇస్లామాబాద్ నుంచి బయలుదేరారు. అమెరికా ప్రతినిధులతో సమావేశం జరగకుండానే ఆయన పర్యటన ముగిసినట్లు పాకిస్థాన్ అధికారులు వెల్లడించారు. పర్యటన సందర్భంగా ఆయన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పాటు సైన్యాధిపతి అసీమ్ మునీర్‌ను కలిశారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు, ప్రాంతీయ పరిస్థితులపై చర్చలు జరిగినట్లు సమాచారం. మిగతా 2లో..

## మెట్రో బోర్డు కొత్తగా పునర్వ్యవస్థీకరణ

- మెట్రో ఛైర్మన్‌గా సిఎస్ రామకృష్ణారావు
- 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు
- మే 1నుంచి మెట్రో ప్రభుత్వం పరం
- ప్రభుత్వ నిర్వహణలోకి రానున్న మెట్రో



హైదరాబాద్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో రైలు విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మే 1 నుంచి ప్రభుత్వ నిర్వహణలోకి హైదరాబాద్ మెట్రోరైలు రానుంది. ఈమేరకు హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణకు ప్రభుత్వం కమిటీ వేసింది. సీఎస్ రామకృష్ణారావు ఛైర్మన్‌గా మిగతా 2లో..

## తెలంగాణలో నేటి నుంచి సెల్ఫ్-ఎన్యుమరేషన్

- వెబ్‌సైట్ ద్వారా వివరాలు అందచేసే అవకాశం
- కులగణనతో పాటు జనగణన ఈసారి ప్రత్యేకం
- జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతీ హోళికెరి




హైదరాబాద్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): జనగణన-2027లో భాగంగా తెలంగాణలో నేటి నుంచి సెల్ఫ్-ఎన్యుమరేషన్ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతీ హోళికెరి తెలిపారు. సెల్ఫ్-ఎన్యుమరేషన్ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని వివరించారు. శనివారం హైదరాబాద్‌లోని జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి జనగణన ఇది అని పేర్కొన్నారు. డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న తొలి జనగణన కూడా మిగతా 12లో..

## తెలంగాణ రాష్ట్ర సేన

- కవిత సారథ్యంలో కొత్త పార్టీ ఆవిర్భావం
- తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం
- నా చెమటను చిందించి.. పోరాటం చేశా
- సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు
- తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు
- మునుపటి కేసీఆర్.. ఇప్పుడు లేడన్నది సత్యం
- పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు
- ప్రజల పక్షాన.. ప్రజల కోసం టీఆర్ఎస్‌తో వచ్చా
- పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత
- గుంటనక్కలు, తోడేళ్ల మధ్య కేసీఆర్ బందీ
- మన మనిషి కాదు.. మరమనిషిగా మారిన కేసీఆర్
- బిఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయింది
- టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి కవిత విమర్శలు
- తెలంగాణ రాష్ట్రంలో కర్కోటకుడి పాలన
- గురుకులాల్లో పిల్లలు చనిపోతున్న పట్టింపేదీ
- సిఎం రేవంత్ పాలనపై కవిత విమర్శలు



హైదరాబాద్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన మిగతా 2లో..

## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

ఇంకా అజ్ఞతంలోనే గణపతి, తదితరులు

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ మిగతా 2లో..

## అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్‌సిగ్నల్
- పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ సంతకాలు

హైదరాబాద్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం మిగతా 2లో..

## ఆర్టీసిని బలోపేతం చేయడమే లక్ష్యం

సమ్మె సమయంలో కార్మికులతో చర్చించి పరిష్కరించాం

ప్రజాప్రతినిధులతో జూమ్ కాల్‌లో చర్చించిన మంత్రి పొన్నం



హైదరాబాద్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): తెలంగాణ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు మిగతా 2లో..

# సంపాదకీయం

## పాంచజన్యం పూరించిన కవిత !

కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి షాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగునంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్ధత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహిళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

## అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

మొదటిపేజీ తరువాయి..



కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

## మరో 47మంది అజ్ఞాత మావోల
# లొంగుబాటు



మొదటిపేజీ తరువాయి..

బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐ÷ూజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణలో భద్రతా బలగాల చర్యలు మరింత ప్రభావం చూపుతున్నాయని డీజీపీ తెలిపారు. నజీవన స్రవంతిలో చేరి తెలంగాణ ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను పొందాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసుల సమర్థవంతమైన పనితీరు వల్ల మొత్తం 818 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారి నుంచి 334 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన పునరావాస ప్యాకేజీలు, పోలీసులు సాగిస్తున్న అవగాహన కార్యక్రమాల వల్ల అడవి బాట పట్టిన వారు తిరిగి ఇంటికి చేరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ భారీ లొంగుబాటుతో రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావం మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## మెట్రో బోర్డు కొత్తగా పునర్వ్యవస్థీకరణ

మొదటిపేజీ తరువాయి..

మెట్రోరైలు కమిటీ ఏర్పాటు చేయగా హెచ్‌ఎంఆర్ఎల్ నిర్వహణకు 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. హెఎంఆర్ఎల్ ఎండీగా ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్ బాధ్యతలు తీసుకోనున్నారు. హెచ్‌ఎంఆర్ఎల్ డైరెక్టర్లుగా జయేశ్‌రంజన్, వికాస్‌రాజ్, సందీప్ కుమార్ సుల్తానియా, శివధర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, జితేశ్ వి.పాటిల్ ఉండగా హెచ్‌ఎంఆర్ఎల్ జాయింట్ ఎండీగా శివేంద్రప్రతాప్ నియామకమయ్యారు. ఈ నెలాఖరులోగా(ఏప్రిల్) హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు స్వాధీనానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. ఈ మేరకు మొదటి దశ స్వాధీనానికి అవసరమైనటువంటి ప్రక్రియకు సంబంధించి జీవో నం.127ను మెట్రోపాలిటన్ ప్రాంతం, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్ శుక్రవారం జారీచేశారు. ఎల్అండ్‌టీకి ఉన్న 100 శాతం ఈక్విటీ వాటా కొనుగోలు చేయడం, ఐఆర్ఎఫ్‌సీ నుంచి లోన్, ఒప్పందాల అమలు, ఇతర అంశాలతోపాటు కేబినెట్ సబ్‌కమిటీ చేసిన సిఫార్సులతో హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్(హెచ్‌ఎంఆర్ఎల్) ఎండీ పలు ప్రతిపాదనలు చేశారు. వీటిపై గురువారం కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాల మేరకు తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. టేకోవర్‌కు సంబంధించి షేర్ పర్చేజ్ అగ్రిమెంట్, ఐఆర్ఎఫ్‌సీ నుంచి లోన్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అండర్‌టేకింగ్ లేఖ, ప్రభుత్వ గ్యారంటీ, ఆర్‌బీఐ(రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) నుంచి డైరెక్ట్ డెబిట్ మాండేట్, రుణ టర్మ్‌షీట్, త్రైపాక్షిక ఒప్పందం, హెచ్‌ఎండీఏ నుంచి ఈక్విటీ నిధుల సమీకరణతోపాటు పలు అంశాలను ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## చర్చలపై అనిశ్చితి..!?

మొదటిపేజీ తరువాయి..

ఈ పర్యటన ప్రాంతీయ ఉద్రిక్తతల మధ్య జరిగింది. అమెరికా-- ఇరాన్ మధ్య రెండో విడత చర్చలకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేయాలని ప్రయత్నిస్తున్న సమయంలో ఈ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది.ఇదిలా ఉండగా, పాకిస్థాన్ ఆశించినట్లుగా అమెరికా- ఇరాన్ మధ్య ప్రత్యక్ష చర్చలు జరగలేదు. ఇరాన్ ప్రతినిధులు చర్చల్లో పాల్గొనే బదులు తమ డిమాండ్ల జాబితాను మాత్రమే పాకిస్థాన్ నాయకత్వానికి అందజేసినట్లు తెలిసింది. ముఖ్యంగా హర్మూజ్‌లోని ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా విధించిన నౌకా నిర్బంధాన్ని ఎత్తివేయాలని వారు కోరినట్లు తెలుస్తోంది. తాజా పరిణామాలతో పాకిస్థాన్ చేపట్టిన మధ్యవర్తిత్వ ప్రయత్నాలు విఫలమయ్యాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా ప్రత్యేక దౌత్య ప్రతినిధి బృందం ఇస్లామాబాద్‌కు రావాల్సి ఉన్నప్పటికీ, ఇరాన్ వారిని కలవడానికి నిరాకరించింది. ఈ సమావేశాల అనంతరం షెహబాజ్ షరీఫ్ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందిస్తూ, ఇరాన్‌తో సానుకూల చర్చలు జరిగాయని పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు చర్చించినట్లు తెలిపారు. ఈ భేటీలో పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా దౌత్య చర్చల ప్రాముఖ్యతను ప్రస్తావించారు. అయితే, గతంలో ఇస్లామాబాద్‌లో జరిగిన తొలి విడత చర్చలు కూడా ఫలించలేదు. దాదాపు 21 గంటల పాటు సాగిన ఆ సమావేశాల్లో ఎలాంటి పురోగతి సాధించలేకపోయారు. మరోవైపు, ఇరాన్, అమెరికా చర్చల నేపథ్యంలో పాకిస్థాన్‌లో భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్య రహదారులను మూసివేసి, రెడ్ జోన్ ప్రాంతాన్ని కట్టుదిట్టంగా పర్యవేక్షించారు. అయితే ఈ చర్యలన్నీ దౌత్య ఫలితాలను ఇవ్వలేకపోయాయి. అయితే, అమెరికా ప్రతినిధులు కూడా శనివారం ఇస్లామాబాద్‌కు చేరుకునే అవకాశం ఉందని ముందుగా వార్తలు వచ్చాయి. అయితే వారు ఎప్పుడు చేరుకుంటారన్న విషయంపై వైట్‌హౌస్ స్పందించలేదు. ఇరాన్ విదేశాంగ మంత్రిని వీడ్కోలు పలకడానికి ఇస్లామాబాద్ సమీపంలోని విమానాశ్రయానికి పాకిస్థాన్‌కు చెందిన సీనియర్ అధికారులు హాజరయ్యారు. భద్రతా కారణాల రీత్యా వారు తమ వివరాలను వెల్లడించలేదు. కాగా, ఇరాన్ దాదాపు రెండునెలలల తర్వాత అంతర్జాతీయ విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించింది. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో తమ గగనతలాన్ని మూసివేసిన టెహ్రాన్ అంతర్జాతీయ విమాన సర్వీసులను నిలిపివేసింది. ఇవాళ టెహ్రాన్‌లోని ఇమామ్ ఖొమేనీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇస్తాంబుల్, ఒమన్ రాజధాని మస్కట్, సౌదీ అరేబియాలోని మదీనా నగరాలకు విమానాలు బయలుదేరినట్లు ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ పేర్కొంది. ఇస్తాంబుల్‌కు 3విమానాలు బయలుదేరినట్లు విమాన ట్రాకింగ్ ప్లాట్‌ఫారమ్ 'ఫ్లైట్ రాడార్ 24' వెల్లడించింది. అమెరికాతో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఇరాన్ తన గగనతలాన్ని ఈనెల ఆరంభంలోనే పాక్షికంగా తెరిచింది.

# తెలంగాణ రాష్ట్ర సేన

మొదటిపేజీ తరువాయి..

హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది.

మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

ఇది ప్రారంభం మాత్రమే, ఇన్‌ఫ్రంట్ దేరీజ్ క్రొకడైల్ ఫెస్టివల్ అని కొతత్గా టీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర సేనను ప్రకటించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్రంలో ఒక కర్కోటకుడి పాలన నడుస్తోందని.. ఒక రాజకీయ నేతను అలా అనకూడదు.. కానీ, అనాల్సి వస్తుందన్నారు. గురుకులాల్లో పిల్లలు చనిపోతున్నా.. సీఎం మాట్లాడట్లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. అందుకే కర్కోటకుడని అంటున్నాం.. ఇప్పుడు మనమే ప్రధాన ప్రతిపక్షం, రెండేళ్ల తర్వాత మనదే అధికారమన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో కొత్త పార్టీ పేరు ప్రకటించిన ఆమె రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పాంచజన్యం పేరుతో ఐదు హామీలు ప్రకటించారు. ప్రభుత్వ స్కూళ్లను బలోపతేం చేస్తూనే ప్రైవేట్ స్కూళ్లలో కూడా ఫ్రీగా విద్య అందిస్తాం.. ఏ రోగమైనా రానీ, ఏ ఆస్పత్రైనా సరే ఉచితంగా అందిస్తాం.. వ్యవసాయం: రైతే రాజు అన్న నినాదాన్ని నిజం చేస్తాం.. ఉపాధి: రూ.2 లక్షల-రూ.20 కోట్ల వరకు యువతకు రుణాలు..ప్రభుత్వం దా÷-వారానే అందిస్తాం. మొదటి ఏడాదిలోనే సింగిల్ నోటిఫికేషన్‌లో 4 లక్షల ఉద్యోగాలు నియమిస్తాం. ఉద్యమకారుల కు లక్ష సూపర్ న్యూమరీ ఉద్యోగాలు ఇస్తాం.. . సామాజిక న్యాయం సాధించాల్సిందే' అని ప్రకటించారు. అనంతరం బీఆర్ఎస్, కేసీఆర్ గురించి కవిత మాట్లాడారు. 'మన కేసీఆర్ అయ్యుంటే పాలమూరు ప్రాజెక్టును కట్టించేవారు. మారిన కేసీఆర్ పంజాబ్ వెళ్లారు. జాతీయ పార్టీ పెడతానని చెప్పారు. సింగరేణిలో గనిలో కార్మికుడు చనిపోతే చూసొచ్చే వ్యక్తి. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. కేటీఆర్ మాట్లాడారంటే అనుకోవచ్చు. ఆయనకు రాజకీయం తెలియదు.

## భారతీయ టెక్కీలకు బిగ్ షాక్!

మొదటిపేజీ తరువాయి..

హెచ్1బి వీసా వ్యవస్థలో మార్పులు చేయాలనే ప్రతిపాదన చట్ట సభల ముందుకు వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుచరులు, రిపబ్లికన్ చట్ట సభ సభ్యులు సంయుక్తంగా ఎండ్ హెచ్ -1 బి వీసా అబ్యూస్ యాక్ట్ ఆఫ్ 2026 అనే కొత్త బిల్లును ప్రతిపాదించారు. అమెరికన్ కార్మికుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఈ కఠిన నిబంధనలను తీసుకువస్తున్నట్టు వారు పేర్కొన్నారు. రిపబ్లికన్ ప్రతినిధి ఎలీ క్రేన్ నేతృత్వంలో ప్రవేశ పెట్టిన ఈ బిల్లు, ప్రస్తుత హెచ్-1బి వీసా విధానాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని కోరుతోంది. ఈ ప్రతిపాదన ప్రకారం అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసాల జారీ మూడేళ్ల పాటు పూర్తిగా నిలిపివేయాలి. ఈ విరామ సమయంలో వీసా వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది, మరింత కఠినమైన నిబంధనలతో తిరిగి ప్రారంభించాలని బిల్లులో పేర్కొన్నారు. ఈ బిల్లు చట్టంగా మారితే అమెరికా వీసా రంగంలో విప్లవాత్మక మార్పులు జరగనున్నాయి. ప్రస్తుతం ఏటా ఇస్తున్న 65వేల హెచ్-1బి వీసాల పరిమితిని ఏకంగా 25వేలకు తగ్గించాలని ప్రతిపాదించారు. వీసా పొందే అభ్యర్థి కనీస వార్షిక వేతనం రెండు లక్షల డాలర్లు ఉండాలి. అంటే సుమారు 1.6 కోట్లు అన్నమాట. ఇది ప్రస్తుతం ఉన్న వేతన ప్రమాణాల కంటే చాలా ఎక్కువ. ప్రస్తుతం అనుసరిస్తున్న కంప్యూటరైజ్డ్ లాటరీ పద్ధతిని రద్దు చేసి, అత్యధిక వేతనం ఇచ్చే అభ్యర్థులకే ప్రాధాన్యత ఇచ్చే వేతన ఆధారిత ఎంపిక విధానాన్ని ప్రవేశ పెట్టాలని ఈ బిల్లు కోరుతోంది.

## మే 9న ప్రధాని మోడీ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది. ముఖ్యంగా ఎంఎంటిఎస్ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచారం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం.రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

## ఆర్టీసిని బలోపేతం చేయడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

జరిపామని, వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు. శనివారం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల చిరకాల స్వప్నమని, దాన్ని తాము నెరవేర్చామని పేర్కొన్నారు. అలాగే కార్మిక సంఘాల ఎన్నికలు, 11శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి అంశాలపై ఆర్టీసీ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ నిర్ణయాలను చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ కార్మికులు సంబరాలు జరుపుకోవాలని నిర్ణయించారని.. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కేడర్ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల బృందం సుమారు 15 గంటలపాటు కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ఇంకా మిగిలిన సమస్యలనూ కూడా దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేసినా, వారి డిమాండ్లు నెరవేర్చలేదని విమర్శించారు. ఆ సమయంలో 30 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవని, వారిని కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని చెప్పారు. సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ శవ రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరించిన తీరు సరికాదని అభిప్రాయపడ్డారు.

## అయిల్ల సుదర్శన్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం



లక్ష్మణ చాంద, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) : తమిళనాడులోని హోసూరు పట్టణములో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమంలో శనివారం రోజున నిర్మల్ జిల్లా వాసి చామనపల్లి గ్రామ సర్పంచ్ ఐట్ల లక్ష్మి భర్త అయిల్ల సుదర్శన్ కు సోషియల్ సర్వీస్ పొలిటికల్ సర్వీస్ అను రంగంపై గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. తమిళనాడు శ్రీ క్షేత్ర ధర్మ ధ్వజ గౌరవ అధ్యక్షులు, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ క్రిష్ణ మూర్తి, అమెరికన్ విస్డం పీస్ అకాడమి సెక్రటరీ డాక్టర్ ఏ. శ్రీధర్, డిఫెన్స్ సీనియర్ సైంటిస్టు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ సెక్రటరీ డాక్టర్ కె. ఎస్. సుబ్రహ్మణ్యం, కర్ణాటక హైకోర్టు ప్రముఖ న్యాయవాది, 17 సార్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ మరియు అసోసియేట్ డైరెక్టర్ ఇన్ సిల్వర్ స్ట్రీన్ వరల్డ్ రికార్డ్ ట్రైనర్ డాక్టర్ అరుణ్ చిన్న దుర్గె, మరియు యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా అయిల్ల సుదర్శన్ మాట్లాడుతూ, తాను గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవ చేస్తూ, రాజకీయ రంగంలో కూడా విశిష్ట సేవలు అందిస్తూ ఎంతోమంది పేదలకు అనేక రకాలుగా సేవలు అందించడం జరిగిందన్నారు. తాను చేస్తున్న కృషికి ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు గుర్తించి ఎంతో ఉన్నతమైన, గౌరవప్రదమైన డాక్టరేట్ ను అందించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇంతటి గొప్ప అవార్డు రావడానికి సహకరించిన, యూనివర్సిటీ అధికారులకు, మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యా జిల్లా సార్లు మా మొర వినేదేవరు...?

– జిల్లా అధికారుల ముందర అబ్దుల్లాపూర్ రైతుల ఆవేదన



లోకేశ్వరం ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) : సార్లు మా బాధ వినరా మమ్మల్ని పట్టించుకోరా మేమంటే అంత చులకన అయ్యా జిల్లా సార్లు మా బాధ వినేదేవరు అని వాళ్ళ ఆవేదనతో వెలిబుచ్చుకున్న దురదృష్టకర సంఘటన లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ లో వివరాల్లోకి వెళితే గత 25 రోజుల క్రితం నుండి మా వడ్ల కటింగ్ పూర్తయిన గత మూడు రోజుల క్రితం గౌరవ ముధోల్ ఎమ్మెల్యే సెంటర్ ప్రారంభించిన తూకం వేయడంలో మాత్రం అధికారులు మాత్రం విఫలమవుతున్నారని రైతులు ఆవేదనతో మాట్లాడుతున్నారు ఎగవేత అంటే మ్యాచర్ రావడంలేదని ఇంకా రైస్ మిల్లర్లు కేటాయించడం లేదని అనేక రకాలుగా సాకులు చెప్పడమే గాని రైతుల ధాన్యం మాత్రం సకాలంలో కొనుగోలు చేయకపోవడం మేం పండించడమే పాపమా అని వారి ఆవేదన పక్క జిల్లా నిజామాబాదులో ఇదివరకే 80% కొనుగోలు పూర్తిచేసిన్న నిర్మల్ జిల్లాలో మాత్రం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు తూకం వేయకపోవడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు రానున్న నెల రోజులలో వర్షాకాలం మొదలవుతున్న తరుణంలో ఇప్పటికే ఈదురు గాలులు వడగండ్ల వానలు కురుస్తున్న అధికారులకు మాత్రం చీమకుట్టినట్టైనా లేదా అని రైతులు ఆరోపిస్తున్నారు ఏది ఏమైనా రైస్ మిల్లర్లు కేటాయించి రెండు రోజులలో తూకం వేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు రైతులు మొరపెట్టుకున్నారు మరి ఎంతవరకు అధికారులు స్పందిస్తారు చూడాలి మరి అని రైతులు ఆవేదన తెలిపారు.

## తాటి ముంజలతో వేసవి తాపానికి చల్లని ఉపశమనం



మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : వేసవి ఎండలు మండిపోతున్న వేళ ప్రజలకు సహజసిద్ధమైన చల్లని ఉపశమనం అందిస్తున్న తాటి ముంజలకు మంచిర్యాల పట్టణంలో మంచి గిరాకీ నెలకొంది. కాలానుగుణంగా లభించే ఈ తాటి ముంజలు ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో విరివిగా అందుబాటులోకి వస్తాయి. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న ఈ సమయంలో ప్రజలు శరీరానికి చల్లదనం కలిగించే ఈ సహజ పండును ఆసక్తిగా కొనుగోలు చేస్తున్నారు. మంచిర్యాల పట్టణంలోని గరిమెళ్ల, మార్కెట్ ఏరియా, బెల్లంపల్లి చౌరస్తా, లక్ష్మీ టాకీస్ చౌరస్తా, నస్పూర్ తదితర ప్రాంతాల్లో తాటి ముంజల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అలాగే చెన్నూరు–మంచిర్యాల–గోదావరిఖని జాతీయ రహదారి పక్కన ఆటోలు, ట్రక్కులలో తీసుకువచ్చి వ్యాపారులు విక్రయాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని చెన్నూరు, లక్షెట్టిపేట, భీమారం, లక్ష్మీపూర్ తదితర ప్రాంతాల్లో ఉన్న తాటి వనాల నుంచి యువకులు, మధ్యవయస్కులు, మహిళలు, పురుషులు ఉదయం వేళలలో తాటికాయలను సేకరించి పట్టణాలకు తీసుకువస్తున్నారు. కత్తులు, గొడ్డళ్లు, కొడవళ్ళు ఉపయోగించి తాటికాయలను కోసి అందులోని ముంజలను తీసి కుప్పలుగా వేసి విక్రయిస్తున్నారు. ఒక్కో ముంజకు రూ.30 నుంచి రూ.40 వరకు ధర నిర్ణయించి అమ్ముతున్నారు. ఈ ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో నడిచి వెళ్లే వారు, ద్విచక్ర వాహనదారులు, కార్లలో ప్రయాణించే వారు తాటి ముంజల వద్ద ఆగి కొనుగోలు చేస్తున్నారు. ఇంటికి తీసుకెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి తింటూ వేసవి వేడిని తగ్గించుకుంటున్నారు. తాటి ముంజలు తినడం వల్ల శరీరానికి పలు ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి సహజంగా శరీరాన్ని చల్లబరుస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల డీహైడ్రేషన్‌ను నివారిస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. వేడి వల్ల కలిగే అలసటను తగ్గించడంలో కూడా ఇవి ఉపయోగపడతాయి. మొత్తంగా తాటి ముంజలు వేసవిలో ప్రజలకు ఆరోగ్యాన్ని, ఉపశమనాన్ని అందిస్తూనే పల్లె ప్రాంతాల చిరు వ్యాపారులకు ఆదాయ వనరుగా నిలుస్తున్నాయి. గిరాకీ అధికంగా ఉండటంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఓకే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వయోవృద్ధురాలికి ట్రై సైకిల్

– అందజేసిన అధ్యక్షులు కృష్ణంరాజు



ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ ప్రాంత యువకుడు గత కొంతకాలంగా ఓ కే ఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . దీని ద్వారా పేదింటి వారితో పాటు ప్రమాదాల్లోకి గురైన వ్యక్తులకు అనారోగ్య పాలైన కుటుంబాలకు తనకు తోచిన విధంగా నగదు వస్తురుపేనా పెండ్లిలలో పుస్తె మట్టలు బట్టలు బహుకరిస్తారు. ఈ దరిమిల ఖానాపూర్ మండలంలోని సింగపూర్ గ్రామంలో గల మచ్చ శంకరవ్వ వయోవృద్ధు రాలు నడవలేని పరిస్థితిలో ఉండగా, ఓకే ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణంరాజు శనివారం సభ్యులతో సింగపూర్ గ్రామానికి వెళ్లి ఆ వృద్ధురాలికి ట్రై సైకిల్ తో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ గ్రామంలోని గ్రామస్తులు ఓకే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులన తోపాటు సభ్యులను అభినందించారు.

# ప్రజా సేవకు పట్టాభిషేకం ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు

– డాక్టరేట్ ప్రధానం




నేరడిగొండ ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) : ప్రజా సేవలో నిరంతరం తపిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ, ఆయనకు లీడర్షిప్ డాక్టరేట్ అందజేసింది. ఢిల్లీలో ఘనంగా నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో అనిల్ జాదవ్ స్వయంగా హాజరై డాక్టరేట్‌ను అందుకున్నారు. ఒక గిరిజన ఎమ్మెల్యేగా, గ్రామీణ ప్రాంత ప్రజల కష్టసుఖాలను దగ్గర ఉండి చూస్తున్న అనిల్ జాదవ్, ఎండనక వాననక నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు అండగా నిలవడమే కాకుండా, విద్య, వైద్యం మరియు మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చూపుతున్న చొరవను యూనివర్సిటీ ప్రతినిధులు కొనియాడారు. ఆయన పట్టుదల మరియు నిబద్ధతనే నేడు ఈ ఉన్నత గుర్తింపునకు కారణమని పేర్కొన్నారు.

ప్రజల ఆశీస్సులే ఈ అవార్డు: ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. అనిల్ జాదవ్ మాట్లాడుతూ .. "ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం నాకు ఎప్పుడూ ఆనందాన్ని ఇస్తుంది. నేను చేసిన చిన్నపాటి సేవలను గుర్తించి, అంతర్జాతీయ స్థాయిలో డాక్టరేట్ అందజేయడం గర్వంగా ఉంది. ఈ గౌరవం కేవలం నాది కాదు, నన్ను నమ్మి ఆశీర్వదించిన బోథ్ నియోజకవర్గ ప్రజలందరిది. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజా అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తాను. డా. అనిల్ జాదవ్, ఎమ్మెల్యే ఈ డాక్టరేట్ దక్కడం పట్ల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన కష్టమే తనను నిలబెట్టిందని, ఆయన సేవలే ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టాయని పలువురు కొనియాడారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు





– నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు రాజు రా సత్యం

ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యా బోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థుల భవిష్యత్తులో పెంపొందించుకోవాలని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ రాజు రా సత్యం అన్నారు. ఖానాపూర్ పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో పిల్లలతో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే అన్నప్రాసన గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యాక్రమం పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్న రు సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అందిస్తున్న ప్రతి పథకాలు విద్యార్థులకు తల్లిదండ్రులకు అందేలా ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ సహాయ సహకారంతో ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా చూసుకోవాలనికోరారు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉచి తంగాఅందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిడిపిఓ శ్రీలత అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి ఆర్పి సునీత ఏఎన్ఎం పార్వతి ఏఎన్ఎం లావణ్య ఆశ కార్యకర్తలు సునీత వణి ఆయమ్మ జాదవ్ కౌసల్య మహిళలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులపై సమగ్రంగా విచారణ జరిపించి అనర్హులను తొలగించాలి



### సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్

ఖానాపూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి) : గత ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులపై సమగ్ర విచారణ జరిపి కన్నా తక్షణమే తొలగించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారి కారి రాజేష్ డిమాండ్ చేశారు. ఖానాపూర్ పట్టణంలోని మున్సిపల్ పార్క్ లో డబుల్ బెడ్ రూమ్ ల బాధితులతో సమావేశం నిర్వహించి శనివారం పలు సమస్యలు చర్చించలు జరిపారు అనంతరం విలేకరుల సమావేశంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ మాట్లాడుతూ పట్టణంలో కొమరం భీమ్ చౌరస్తాలో నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్‌లలో అక్రమాలు జరిగిందని గత రెండు సంవత్సరాల కాలం నుండి బాధితులతో అనేక ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లో అనర్హులను తొలగించి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాల్సి ఉందని. విచారణ పేరుతో కాలయాపన చేస్తూ కొంతవరకే లిస్టు పెట్టడం జరిగిందని అవరోపించారు కానీ పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. ఈ సమస్యను ఇంకా ఎన్ని రోజులు జాప్యం చేస్తారని, అసలు సమస్య పరిష్కారిస్తారా లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉందన్నారు అనర్హుల తొలగింపులో అధికారులకు ముందుకు వెళ్లేలా ఆటంకాలు ఎదురైతే నిజమైన లబ్ధిదారుల నుంచి సెల్ఫ్ అఫిడవిట్ తీసుకొని వారికే ఇళ్లను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాంఅన్నారు ప్రభుత్వాలు పేదల కోసం, అర్హులైన వారికి ఇవ్వాలన్నారు. ఒకవేళ ఈ సమస్య పరిష్కరించకపోతే లబ్ధిదారుల తో కలిసి ఖానాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో వంట వార్పులతో అక్కడనే నివాసం ఏర్పాటు చేయవలసిన పరిస్థితి ఉంటుందని రాజేష్ హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉందని . వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఇప్పటికైనా నోటీసుల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. లేనియెడల భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం లింగన్న, ఎం సి పి ఐ యు మండల కార్యదర్శి సురేష్, డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ తోటరాద, లావణ్య, శరీన, గంగోత్రి, మధు, మజీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కారణాల వల్లే ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయిన సింగరేణి

- 53 వేల కోట్ల బకాయిల వసూళ్లలో గుర్తింపు సంఘాల వైఫల్యం
- ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాల స్వార్థ విధానాలపై విమర్శలు
- 12వ వేతన ఒప్పందం కోసం దశలవారీ ఆందోళనలకు సిద్ధం కావాలి
- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్–బీఎంఎస్)





మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : మణుగూరు ఏరియా పీకే ఓసీ–4లో పిట్ సెక్రటరీ రాంబాబు అధ్యక్షతన శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, ఏరియా ఉపాధ్యక్షుడు భూక్య కిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుదోవ విధానాలు, అధిక రాజకీయ జోక్యం కారణంగా ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆర్థికంగా బలహీనపడిందని ఆరోపించారు.

డిసెంబర్,2025 నాటికి సింగరేణికి రావలసిన సుమారు 53 వేల కోట్ల బకాయిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి వసూలు చేయడంలో గుర్తింపు సంఘాలు అయిన ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ విఫలమయ్యాయని విమర్శించారు. దీని వల్ల సంస్థ ఆర్థిక ఇబ్బందులు మరింత తీవ్రమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా కొనసాగిన ఏఐటీయూసీ తమ పదవీకాలంలో కార్మిక సమస్యల పరిష్కారంలో విఫలమైందని, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని తెలిపారు. గుర్తింపు కాలం ముగిసిన తరువాత ఆందోళనలు చేపట్టడం శోచనీయమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సొంతింటి పథకం, పెర్క్‌పై ఇన్‌కమ్ టాక్స్ రీయింబర్స్ మెంట్, క్యాడర్ స్కీమ్‌ల అమలులో కూడా ఈ సంఘాలు విఫలమ య్యాయని విమర్శించారు. అదేవిధంగా కొత్త గనుల కేటాయింపులో రాజకీయ కారణాలతో సింగరేణికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. గతంలో గనులు రాకుండా అడ్డుకున్న సంఘాలే ఇప్పుడు వేలం ద్వారా గనులు సాధించాలని చెప్పడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యా నించారు. ఉత్పత్తి లక్ష్యాలు సాధించలేకపోవడానికి ఈ సంఘాలు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) రాజకీయాలకు అతీతంగా సింగరేణి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు. మణుగూరు పీకే ఓసీ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టును సింగరేణికి కేటాయించేలా బీఎంఎస్ కృషి చేస్తుందని తెలిపారు. బొగ్గు బ్లాకుల వేలం ద్వారా కొత్త గనులు సాధించి సంస్థ మనుగడ కోసం చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న బీఎంఎస్‌ను కార్మికులు ఆదరించి ప్రత్యామ్నాయ సంఘంగా ఎన్నుకోవాలని పిలుపు నిచ్చారు.ప్రస్తుతం అమల్లో ఉన్న 11వ వేతన ఒప్పందం ఈ ఏడాది జూన్ 30తో ముగియనుండగా, జూలై 1 నుంచి అమల్లోకి వచ్చే 12వ వేతన సవరణ కోసం జేబీసీసీఐ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని బొగ్గు గనుల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించాలని బీఎంఎస్ నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్ర బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి గారికి కూడా జేబీసీసీఐ ఏర్పాటు చేయాలని ఏబీకేఎంఎస్ ద్వారా లేఖ పంపినట్లు తెలిపారు. 12వ వేతన ఒప్పంద సాధన కోసం చేపట్టే ఆందోళనల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భూక్య కిషన్, మొగిలి పాక రవి, రంజిత్, రాంబాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'ప్రపంచ మలేరియా దినోత్సవం'

– మలేరియా రహిత సమాజమే లక్ష్యం – డాక్టర్ సద్దాం



నేరడిగొండ, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైద్యాధికారి డాక్టర్ సద్దాం మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతోనే మలేరియా మహమ్మారిని తరిమికొట్టవచ్చని పేర్కొన్నారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో దోమలు చేరకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్ఈఓ) పవార్ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత హెల్త్ అసిస్టెంట్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరూ కలిసి మలేరియా నివారణపై ప్రతిజ్ఞ చేశారు.

## నిర్ణీత సమయంలో సీట్లను భర్తీ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలి

– ప్రిన్సిపల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ



మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : నిర్ణీత సమయంలో సీట్లను భర్తీ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో నిర్వహిస్తున్న "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా టీజీస్వరేస్ సంస్థల్లో అడ్మిషన్ల ప్రక్రియపై ప్రత్యేక సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఆంగ్ల అధ్యాపకురాలు వహీదా నిర్వహించగా, ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల పురోగతిపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనూష, బోధనా సిబ్బందితో కలిసి చర్చించారు.కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లను గుర్తించి, వాటిని నిర్ణీత గడువులోపు భర్తీ చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రిన్సిపల్ సూచించారు. ముఖ్యంగా డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు సంబంధించిన ఖాళీల వివరాలను సేకరించి, వాటి ఆధారంగా త్వరితగతిన అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశం లో బోధనా సిబ్బంది పాల్గొని తమ అభిప్రాయాలను తెలిపారు.

## సింగరేణి కార్మికుల సమస్యలను ఆర్టీసీ కార్మికుల తరహాలో వెంటనే పరిష్కరించాలి

– ఐఎన్టీయూసీ డిమాండ్



మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమ్మెకు స్పందించి వారి సమస్యలను పరిష్కరించి నట్లే, సింగరేణి కార్మికులు సమ్మెకు దిగకముందే వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు డిమాండ్ చేశారు. డా. బి. జనక్ ప్రసాద్, సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ సారథ్యంలో ఐఎన్టీయూసీ యూనియన్ సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి అనేక మార్లు చర్చలు, సమావేశాలు, మెమోరాండంల ద్వారా తీసుకెళ్లిన అంశాలపై సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి సంస్థ గత 137 సంవత్స రాలుగా కార్మికుల కృషితో అభివృద్ధి చెందుతూ, వారి రక్తం చెమటల ఫలితంగా లాభాల బాటలో నడుస్తూ ప్రభుత్వానికి ఆర్థికంగా తోడ్పడిందని పేర్కొన్నారు. ఎన్నో ప్రాణత్యాగాలతో సంస్థను నిలబెట్టిన ఘన చరిత్ర సింగరేణి కార్మికుల దేనని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో సింగరేణి సంస్థకు చెందిన సుమారు 11,500 కోట్ల మిగులు నిధులను వినియోగించి, సంస్థపై 29,000 కోట్లకు పైగా బకాయిల భారాన్ని మోపిందని ఆరోపించారు. ఈ కారణంగా ప్రస్తుతం సంస్థ ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయి కొత్త ప్రాజెక్టులు చేపట్టలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి భవిష్యత్తు కోసం కొత్త ప్రాజెక్టుల ఏర్పాటు, అలాగే కార్మికుల సంక్షేమానికి సంబంధించిన ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. సొంతింటి పథకం, అలవెన్స్‌లపై చెల్లిస్తున్న ఇన్కమ్ టాక్స్ రీయింబర్స్ మెంట్, మెరుగైన పదోన్నతులు, నూతన ప్రాజెక్టుల ఏర్పాటు తదితర కార్మిక సంక్షేమ అంశాలతో కూడిన మొత్తం 15 ప్రధాన డిమాండ్లను ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించిన విధంగానే సింగరేణి కార్మికుల సమస్యలను కూడాప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల భాగస్వామ్యంతో తీవ్ర ఆందోళనలు, సమ్మెలకు దిగాల్సిన పరిస్థితులు ఏర్పడకముందే ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సి.హెచ్. భీమ్ రావు, కలవేని శ్యాం, గరిగ స్వామి, పి. తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, ఏ. రవీందర్ రెడ్డి, చాట్ల అశోక్, ఐరెడ్డి తిరుపతి రెడ్డి, ల్యాగల శ్రీనివాస్, పి. మల్లారెడ్డి, ఆర్. గోపాల్ రెడ్డి, కారుకూరి మనోజ్, జీవన్ రావు, వెంకటేశ్వర్లు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె బాట

### బస్సులు బంద్ ప్రయాణికులకు ఇబ్బందులు

కల్వకుర్తి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి ) : తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు బుధవారం సమ్మె బాట పట్టారు. ప్రభుత్వంతో నిర్వహించిన చర్చలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో, మంగళవారం అర్ధరాత్రి నుంచే కార్మికులు తమ విధులను



బహిష్కరించారు. దీంతో బస్సులన్ని డిపోలకే పరిమితం అయ్యాయి.ఈ సమ్మె కారణంగా కల్వకుర్తి డిపోలో ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. కార్మిక సమస్యలను పరిష్కరించాలని తెల్లవారుజాము నుండే డిపోల ముందు బంద్ పాటించారు. డిపోలో పలు గ్రామాల బస్సు సర్వీసులు నిలిచిపోవడంతో ఉదయం నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితిని అదుపులో ఉంచడానికి ప్రభుత్వం బస్ డిపో వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసింది. కల్వకుర్తి డిపోలో 98 బస్సులు డిపోకే పరిమితం కాగా, సుమారు 260 మంది ఉద్యోగులు ఆందోళనలో పాల్గొన్నారు. డిపో గేట్ల ముందు బైఠాయించిన కార్మికులు, విధులకు వచ్చే కాంట్రాక్టు ఉద్యోగులను అడ్డుకున్నారు. ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలు, పెండింగ్లో ఉన్న పే-స్కేల్ను అమలు చేయడం, యూనియన్లను పునరుద్ధరించడం వంటి 32 ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఓటరు మ్యాపింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి): జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటరు మ్యాపింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) టి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన, ఓటరు మ్యాపింగ్ పనులను పరిశీలించారు. గ్రామ పాలన అధికారులు ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించి యుద్ధ ప్రాతిపదికన మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, కళ్యాణ లక్ష్మి , షాదీ



ముబారక్ పథకాల కింద వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సాధా బైనామా, భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి నివేదికలు సమర్పించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల సేవలకు సంబంధించిన దరఖాస్తులను వేగంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఓటరు మ్యాపింగ్ పనుల పురోగతిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ పాలన అధికారులతో సమీక్షించారు. జిల్లాలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు.

## పార్థిక దేహానికి నివాళి



అచ్చంపేట ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి) లింగాల మండల కేంద్రానికి చెందిన ఇరుకు సుధాకర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉంటూ గత కొన్ని నెలల నుంచి అనారోగ్య బారిన ఉండడంతో, ఆయన శనివారం మృతి చెందడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రావు మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళిని అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు సుధాకర్ మరణించడం చాలా బాధాకరంగా ఉందని ఆయన కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ గౌడ్ వెంకటయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ టాపర్లకు కాంగ్రెస్ నేతల సత్కారం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 25: ఐజ పట్టణంలో ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఆరుగురు టాప్



విద్యార్థులను శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమనీ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు,మాస్టర్ షేక్షావలి ఆచారి ఆధ్వర్యంలో జరిగింది.సీఐ శంకర్,ఎస్ఐ మల్లేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలు

మల్దకల్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారులలో ఒకరైన మల్దకల్ శ్రీశేష దాసుల 141 వ,ఆరాధన ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి.శ్రీ శేషదాసుల సన్నిధానంలో వారి ముని మనుమలైన దీరేంద్ర దాస్,రాఘవేంద్ర దాస్, విష్ణుదాస్ ఆధ్వర్యంలో ఉత్తరారాధన సందర్భంగా శ్రీ



సత్యనారాయణ స్వామి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాయిచూర్ శేషగిరి దాస్ హాజరై దాసవాణి కార్యక్రమం ద్వారా పురందరదాసు,విజయ దాస్,గోపాలదాసుల,శేషదాసుల సంకీర్తనలు ఆలకించగా పలువురుని మంత్రముగ్ధులను చేసింది.అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,మోహన్ రావు శ్రీనివాస చారి,మధుసూదనాచారి,పట్వారీ అరవిందరావు,బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వివిధ అంశాలపై వేసవిలో నిర్వహించే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ నిష్ణాతులైన శిక్షకులు నేర్పించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వం ఈ క్యాంపులను నిర్వహిస్తోందన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా విషయాలను ఎప్పటికప్పుడు సంబంధిత మాస్టర్లను అడిగి తెలుసుకోవాల్సిందిగా సూచించారు. శిబిరం నిర్వహించేటప్పుడు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా





నర్సింగ్ రావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం చింతలపేటలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసే వేసవి శిక్షణ శిబిరాన్ని అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇక్కడ నిర్వహిస్తున్న శిబిరంలో కంప్యూటర్,యోగ,మార్షల్ ఆర్ట్స్, నృత్యం,చిత్రలేఖనం తదితర అంశాలను విద్యార్థులకు విద్యార్థులు హైదరాబాదులో,ఇతర జిల్లాల విద్యార్థులు గద్వాలలో నిర్వహించే శిబిరాల్లో నెల రోజులపాటు వివిధ అంశాల్లో తర్ఫీదు పొందుతారన్నారు.విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక,క్రీడా,కళా రంగాల్లోనూ రాణించేందుకు ఇలాంటి శిబిరాలు దోహదపడతాయన్నారు.కొత్త విషయాలను నేర్చుకునేందుకు విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు.తమకు తెలియని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.తాము కూడా తరచూ శిబిరాన్ని సందర్శిస్తూ పరిశీలించడం జరుగుతుందన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ వసతి గృహంలోని గదులను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, ఏఎస్సిడబ్ల్యూఓ నాగరాజు,వివిధ వసతి గృహాల వార్డెన్లు,తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నివారణకు ఉచిత వైద్య శిబిరం - గ్రామస్థులకు అవగాహన

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి ) ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం క్షయ వ్యాధి నివారణకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి మొత్తం 113 మంది హాజరుకాగా, వారిలో 98 మందికి ఛాతి ఎక్స్‌రేలు నిర్వహించారు. మిగతా వారికి బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. వైద్యులు క్షయ వ్యాధి లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రారంభ దశలో గుర్తిస్తే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కె.ఎం. నారాయణ మాట్లాడుతూ గ్రామస్థులు ఆరోగ్యంగా ఉండటానికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో అవసరమని అన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ గోపాల కృష్ణ, జిల్లా క్షయ నివారణ సూపర్వైజర్ సత్యనారాయణ, వైద్యులు డాక్టర్ కిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.ఎం. నారాయణ, ఉప సర్పంచ్ గున్ని సుమిత్ర, లక్ష్మయ్య, ఏఎన్ఎం కొండమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్యామసుందర్, ఆశ కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో అవగాహన ర్యాలీ

గద్వాల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం (ఏప్రిల్ 25) ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు.పాత డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ఉదయం 9:30 గంటలకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.సంధ్యా కిరణమై,వైద్య సిబ్బంది,అర్బన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.మలేరియా వ్యాధి నివారణపై నినాదాలు చేస్తూ ఆశా కార్యకర్తలు పట్టణంలోని పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి తిరిగి కార్యాలయానికి చేరుకున్నారు.అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న,ప్రపంచవ్యాప్తంగా మలేరియా దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా ఈ వ్యాధి నిర్మూలనకు,ప్రజల్లో అవగాహన పెంపుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 106 దేశాల్లో 3.3 బిలియన్ మంది మలేరియా ప్రమాదానికి గురవుతున్నారని,2012లో ఈ వ్యాధి కారణంగా 6,27,000 మంది మరణించారని, ముఖ్యంగా ఆఫ్రికా దేశాల్లో పిల్లలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని చెప్పారు. అనంతరం డాక్టర్ సంధ్యా కిరణమై మలేరియా నివారణకు పాటించాల్సిన ముఖ్య జాగ్రత్తలను వివరించారు.దోమల పెరుగుదలను నియంత్రించేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,పాత టైర్లు,కుండలు,కూలర్లు వంటి వాటిని శుభ్రంగా ఉంచాలని సూచించారు.కిటికీలకు మెష్‌లు అమర్చుకోవడం, దోమతెరలు వినియోగించడం అవసరమన్నారు.సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు శరీరం పూర్తిగా కప్పే దుస్తులు ధరించడం,దోమలు కుట్టకుండా క్రీములు లేదా వేపనూనె ఉపయోగించడం మంచిదని తెలిపారు.పిల్లలు,గర్భిణీ స్త్రీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరమన్నారు.జ్వరం,చలి,తలనొప్పి,వాంతులు,ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే రక్త పరీక్ష చేయించుకోవాలని,ప్రారంభ దశలో గుర్తిస్తే మలేరియాను పూర్తిగా నయం చేయవచ్చని సూచించారు.మలేరియా నిర్ధారణ అయిన తర్వాత వైద్యులు సూచించిన మందులను పూర్తి కోర్సు వరకు తీసుకోవాలని,మధ్యలో ఆపితే వ్యాధి మళ్లీ వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక,సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న,ఎన్సిడీ జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్,సీసీ వెంకటేష్,ఏఎస్ఓ తిరుమలేష్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి,ఎంసీహెచ్ సూపర్వైజర్లు,సుబ్బలక్ష్మి ,షేక్ అమ్మ,అర్బన్ సెంటర్ సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

అచ్చంపేట ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు అన్నారు. శనివారం లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీకి వెన్నుముక్కలాగా ఉంటూ, ముందుకు వెళ్లే వారికి తప్పనిసరిగా భవిష్యత్తులో మంచి స్థానాన్ని పొందుతారని అన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా రామచంద్రర్ని నియమించడం



జరిగింది. గ్రామ అధ్యక్షునికి సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించరాణి ప్రశంసించిన ప్రధాన న్యాయమూర్తి శ్రీ. బోయ శ్రీనివాసులు.

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) శనివారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్లో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన కేసులు డిస్పోసల్ చేసి నారాయణపేట డిస్టిక్ 18వ ర్యాంకు స్థానంలో ఉన్నాము అనీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీస్ అధికారులకు అభినందించారు. ఈ ర్యాంకు రావడానికి కృషిచేసిన పోలీసులు అధికారులు జిల్లా ఎస్పీ శ్రీ వినీత్ గారు మరియు కోర్ట్ కానిస్టేబుల్ లను ముందుగా జైలు లో ఉన్న ఖైదీల కేసులను డిస్పోసల్ చెయ్యాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పి వినీత్ గారు మాట్లాడుతూ మార్చ్ 28న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసులందరూ ఏ విధంగా సహకరించి కేసులను పరిష్కరించారో






న్యాయమూర్తి శ్రీ. బోయ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ..రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. న్యాయమూర్తి మాట్లాడుతూ జూన్ 20న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. లోక్ అదాలకు కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇదివరకు జరిగిన మార్చ్ 28వ తేదీన జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించి మొత్తం 5149 అభినందించారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, ఈ .పి కేసులను, ఎన్ ఐఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా చర్చించారు పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక్ ఆదాలత్లో డిస్పోసల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. తదుపరి ఎన్ బి డబ్ల్యూకేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమన్నారు. ముందుగా గౌరవనీయులైన హై కోర్ట్ జడ్జ్ ఆదేశానుసారం అదేవిధంగా జూన్ 20న జరగబోయే జాతీయ ఉపయోగించుకొని రాజి మార్గం ద్వారా కేసులని తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు శ్రీ బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ డిఎల్ఎస్ఎ శ్రీమతి వింధ్య నాయక్, శ్రీ బి.మనోజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, శ్రీమతి సుస్మిత జూనియర్స్ సివిల్ జడ్జి మరియు శ్రీ. అవినాష్ గారు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు ఎస్పీ, డీస్పీ మరియు పోలీస్ సిబ్బంది, ఆర్ అండ్ బి రాములు ఇతర అధికారులు పాల్గొన్నారు.....

## వర్షాకాలానికి ముందే సన్నాహాలు - జడ్చర్లలో స్ట్రామ్ వాటర్ పనులపై ఫోకస్

జడ్చర్ల టౌన్ , ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి ) వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యల భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ పనులు వేగవంతం అవుతున్నాయి. ముఖ్యంగా 10వ వార్డులో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశించారు.



ఎమ్మెల్యే సూచనల మేరకు ఈఈ విజయ భాస్కర్ రెడ్డి తన బృందంతో కలిసి పనుల పురోగతిని స్థలంలోనే పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, అమలు పరిస్థితులపై కాంట్రాక్టర్‌తో చర్చించి పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని 10వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రాజు అధికారులకు సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు, వరద సమస్యలు తలెత్తకుండా ఈ పనులు కీలకంగా మారనున్నాయి.

## ఫకీర్ నగర్‌కు నీటి ఉపశమనం - మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి ) వేసవికాలంలో తాగునీటి కొరతను నివారించేందుకు జడ్చర్ల ఫకీర్ నగర్



ప్రాంతంలో కీలక చర్యలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం మరియు జడ్చర్ల ఎమ్మెల్యే జన్నంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలూరు రోడ్డులోని ఫకీర్ నగర్ కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేసి నీటి సరఫరాను మెరుగుపరిచారు. వేసవిలో తీవ్రంగా ఎదురయ్యే నీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ చర్యలతో కాలనీవాసులు ఉపశమనం పొందుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరంతర నీటి సరఫరా అందేలా అధికారులు చర్యలు తీసుకోవడం ప్రజలకు ఊరటనిచ్చింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సుంకసారి రమేష్, వార్డు ఆఫీసర్ వైష్ణవి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు

### - తల్లిదండ్రులకు ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి బ్యూరో) మైనర్లు వాహనాలు నడపడం పెరుగుతున్న నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లాలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్" కార్యక్రమం భాగంగా వాహనాల తనిఖీలు



నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలలో 5 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, వేసవి సెలవుల సమయంలో పిల్లలు ఇంటి వద్ద ఉండడంతో కొంతమంది మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ రోడ్లపైకి వస్తున్నారని తెలిపారు. ఇది ప్రమాదాలకు దారితీసి గాయాలు, ప్రాణనష్టానికి కారణమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరిస్తూ, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాల్య నాయక్ ఎస్ఐతో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

అచ్చంపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) యువతి యువకులు క్రీడల్లో పాల్గొంటే వారికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రావు అన్నారు. లింగాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా యువజన క్రీడల



శాఖ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థుల క్రీడల్ని తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు యువకులు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొని, క్రీడా నైపుణ్యాన్ని అందుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దుతో మేడే జరుపుదాం

గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 25: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే గోడప్రతులను శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి




జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ,లేబర్ కోడ్స్ రద్దు నినాదంతో 140వ మేడే దినోత్సవాన్ని జరుపాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అమెరికా చికాగో కార్మికుల పోరాట ఫలితంగానే 8 గంటల పని విధానం సాధ్యమైందని తెలిపారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను దెబ్బతీస్తాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నాంపల్లి,ఏప్రిల్,25(ప్రజాజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మండల పంచాయతీ అధికారి సిహెచ్ మధుకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి



మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్స్ రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అబ్బనబోయిన వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొమ్ము లక్ష్మయ్య, బచ్చనబోయిన లక్ష్మయ్య, గిరి , మరియమ్మ, ఈరమ్మ, పార్వతమ్మ, సులోచన నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న ఆరోగ్య భద్రత ఉచిత మెగా వైద్య శిబిరం

మోత్కూరు, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక చేనేత సహకార



సంఘం భవనము నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, చేనేత జౌళి శాఖ యాదాద్రి జిల్లా వారి సౌజన్యంతో నేతన్నకు ఆరోగ్య భద్రత మెగా వైద్య శిబిరాన్ని మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎంతో ఓర్పుతో కష్టం చేసి బట్ట నేసి మనకు అందిస్తున్నారనీ, వారి ఆరోగ్య భద్రత దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆర్థోపెటిక్ విభాగం జనరల్ మెడిసిన్ విభాగం, కంటి చికిత్స విభాగం డాక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ సత్యనారాయణ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు జల్ది రాములు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నరసయ్య, జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్, సుమన్ , మోత్కూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్ కుమార్, చేనేత సహకార సంఘం మేనేజర్ వేముల నర్సయ్య, పోచం కన్నయ్య, వంగరి రాములు, పసునూరి యాదయ్య, కూరపాటి రాములు, చుంచు లక్ష్మయ్య, కొక్కుల సత్యనారాయణ, జల్ది సోమయ్య, రేగోటి సత్యనారాయణ, శ్రీనివాస్, దోర్న గోపయ్య, చేనేత కార్మికులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆయాలు పాల్గొన్నారు.


## జాతీయ ఉపాధి హామీ పనులను, సీసీ రోడ్ల నిర్మాణాలను అడ్డుకుంటున్న ఎమ్మెల్యే మందుల సామెల్



మోత్కూరు, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): మోత్కూర్ మండలంలోని పాలడుగు, పనకబండ, రాగిబాయి గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులను, సీసీ రోడ్ల నిర్మాణాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కావాలనే అడ్డుకుంటున్నారని బిజెపి మోత్కూరు మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలడుగు సర్పంచ్ రెబల్ అభ్యర్థి కావడం కారణంగా వ్యక్తిగత అక్కసుతో ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేస్తున్నారని ప్రజల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. రాజకీయ ద్వేషాలతో గ్రామాల అభివృద్ధిని బలిచేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కీలకంగా అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఎమ్మెల్యే అడ్డుకోవడం దురదృష్టకరం అన్నారు. దీనివల్ల పేద ప్రజలు ఉపాధి అవకాశాలు కోల్పోవడంతో పాటు గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా నిలిచిపోతున్నాయని అన్నారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నిలిచి పోయిన ఉపాధి హామీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణాలను పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యుత్ఘాతంతో నాలుగు పాడి గేదెలు మృత్యువాత

తిరుమలగిరి, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి): విద్యుత్ఘాతంతో నాలుగు పాడి గేదెలు మృత్యువాత పడిన సంఘటన త్రిపురారం మండలంలోని నీలయగూడెం ముత్యాలమ్మ గుడి వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.స్థాని కులు , పాడి రైతు బుర్రి నాగయ్య కు చెందిన నాలుగు పాడి గేదెలు రోజు వారి లాగే శుక్రవారం ఉదయం మేతకు వెళ్లి రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో వెంటనే బుర్రి నాగయ్య గ్రామ శివారులో వెతుక్కుంటూ వెళ్లగా నాలుగు



పాడి గేదెలు విద్యుత్ఘాతంతో మృతి చెందాయని గుర్తించి కన్నీటి పర్యమైనాడు.వెంటనే స్థానికులు విద్యుత్ అధికారులకు, సమాచారం అందించారు.విద్యుత్ అధికారులు వచ్చి వివరాలు సేకరించారు.సుమారు వాటి విలువ రూ.3లక్షలు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.పాడి గేదెలు మృతి చెందిన రైతుకు నష్టపరిహారం వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మోత్కూర్ మున్సిపాల్టీ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ధర్నా !

మోత్కూరు, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): మోత్కూర్ మున్సిపాల్టీ పరిధిలోని 12 వార్డులలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా



కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మున్సిపల్ చేర్మెన్ గడ్డం స్వప్న, కమిషనర్ సతీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బొల్లు యాదగిరి మాట్లాడుతూ బృందావన్ కాల్వలో చెత్త చేరి దుర్వాసనతో కాల్వ పక్కన ఉన్న ఇండ్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే శుభ్రం చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అంబేద్కర్ విగ్రహం నుండి అన్నెపు వాడ వరకు రోడ్డు వేడెల్పు చేసి, సీసీ రోడ్డు వెయ్యాలని, డ్రైవర్ కాలనీ, సుందరయ్య కాలనీలలో సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో మురికికాల్వ నిర్మాణం కోసం కొన్ని కట్టడాలను కూల్చి వదలి వేశారని, వెంటనే కాల్వ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, కూరపాటి రాములు, కందుకూరి నర్సింహా, గుండు లక్ష్మి, కందుకూరి అంజమ్మ, లోడే నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ ఎన్యుమరేషన్ పై అవగాహన సమావేశం

ఆలేరు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరూ రాబోయే జనాభా గణనలలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలని గౌరవ అదనపు కలెక్టర్ రెవిన్యూ యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ కె వెంకా రెడ్డి అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐసిడిఎస్ శాఖ అంగన్వాడీ టీచర్స్ తో జరిగిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ తప్పనిసరిగా చేయాలని, దీని ద్వారా ఖచ్చితమైన సరియైన సమాచారం ప్రభుత్వానికి చేరుతుందన్నారు. మండల సెన్సెస్ చార్జి ఆఫీసర్ మరియు తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు మాట్లాడుతూ సెల్ఫ్ ఎన్యుమరేషన్ అనేది తెలంగాణలో రేపు అనగా 26వ తేదీ నుండి సైట్ ఓపెన్ అవుతుందని, ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్క విద్యావంతుడు సాధ్యమైనంతవరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలని సూచించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాస్టర్ ట్రైనర్ దూడల వెంకటేష్ సెల్ఫ్ ఎన్యుమరేషన్ పై అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో అదనపు చార్జ్ ఆఫీసర్ ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, సూపర్వైజర్ అండాలు, అంగన్వాడీ టీచర్లు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

నార్కట్ పల్లి ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి): నార్కట్ పల్లి మండల కేంద్రంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సమావేశం చెరుకు పెద్దులు గారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణత్యా



గాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, మే 1వ తేదీన మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 140 ఏళ్ల క్రితం చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిందని గుర్తు చేశారు. ఆనాడు కార్మికులు చిందించిన రక్తదార ఫలితంగానే 8 గంటల పని విధానం, సెలవు సౌకర్యాలు మరియు కనీస వేతన చట్టాలు ఏర్పడ్డాయని తెలియజేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిని 4 కార్పొరేట్ అనుకూల 'లేబర్ కోడ్‌లు'గా మార్చడం కార్మిక వర్గానికి పెను ప్రమాదమని హెచ్చరించారు.8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే వెసులుబాటును ఈ కోడ్‌లు కల్పిస్తున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన సంఘటితమయ్యే హక్కు, నిరసన హక్కు, సంఘం పెట్టుకునే హక్కును, సమ్మె చేసే అధికారాన్ని కాపాడాల్సిన ప్రభుత్వాలు యాజమాన్య భద్రత కవచాలుగా మారడం శోచనియం అన్నారు. లేబర్ కోడ్స్ అమలవుతున్న నేపథ్యంలో కార్మికులు సంఘటితమై తమ బ్రతుకులు మార్చు కొరకు ఈ మేడే ను ఉద్యమంగా వాడవాడలా గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి మేడే సందర్భంగా ఎర్రజెండాలను ఎగురవేసి పోరాట స్ఫూర్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు జాల యాదమ్మ, కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, బొల్లెదు సైదులు, భగవంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.†

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే మరోసారి ఉద్యమిస్తాం

### ఉద్యమాలకు సిద్ధం ఉద్యమకారుల ఆవేదన

ఆలేరు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) నేటి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఇస్తామన్న పింఛన్ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు వీటిని అమలు చేయాలని అన్నారు లేనియెడల తెలంగాణ ఉద్యమకారులం మరో ఉద్యమానికి సిద్ధపడతామని హెచ్చరించారు




హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని కమిటీల పేరుతో నాన్చుడు ధోరణిగా వ్యవహరిస్తుందని ఆలేరు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ మొరిగాడి వెంకటేష్ కో-కన్వీనర్ ఇక్కిరి శ్రీనివాసులు అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క ఉద్యమకారునికి ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రతిఫలాలను ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు నేటి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 250 గజాల ప్లాటు హెల్త్ కార్డు తెలంగాణ ఉద్యమ ఆలేరు నుండి మలిదశ ఉద్యమకారుల ఉద్యమం మొదలవుతుందని తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో ఆడెపు బాలస్వామి ,పిక్క శ్రీనివాస్, జంపాల శ్రీనివాస, పూల నాగన్న, ఆర్ జనార్దన్ ,మురిగాడు ఇందిరా ,మందుల విజయ, గడ్డం నాగరాజు ,మొగలగాని మల్లేశం ,అంగడి అరవింద్ ,సుదగాని ఉదయ్ ,ఇక్కిరి కుమార్ ,పాశికంటి శ్రీనివాస్, పుట్ట కృష్ణ ,మురిగాడి అశోక్ ,నీల రామన్న ,కందగట్ల నరేందర్, జాంగిర్ దేశ రెడ్డి ,హరికృష్ణ ,సర్వర్ పాషా, కుడికాల భాను ,ప్రసాద్ ,నీలయ్య జయరాం నాయక్ ,మదర్ ,మురళి ,కవిత ,సుజాత తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర వేడుకగా వాసవి జయంతి

### ప్రభుత్వానికి ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు

### వాసవి మాత జయంతి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేత

కోదాడ టౌన్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వేడుకగా నిర్వహించాలని నిర్ణయించడం పట్ల



ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నేడు ఆదివారం కోదాడలోని కోదండ రామాలయ ప్రాంగణంలో ఉన్న వాసవి అమ్మవారి ఆలయంలో జయంతి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాసరావు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత రాయపూడి వెంకటనారాయణలు శనివారం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుసుమ, ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి లను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పూజల అనంతరం నాగు బండి వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## రోడ్డుపై మురికి నీరు, గుంతలు.. ప్రయాణికుల ఇబ్బందులు

నాంపల్లి, ఏప్రిల్,25(ప్రజా జ్యోతి): నాంపల్లి మండల కేంద్రం నుంచి చండూరు వెళ్లే ప్రధాన రహదారి గుండా రోడ్డుపై మురికి కాలువ నీరు పారడం వల్ల ప్రజలు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై మురికి నీరు నిలిచిపోవడం వల్ల వాహనదారులు, పాదచారులు నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. మురికి కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తతో మూసుకు పోవడం వలన మురికి నీరు రోడ్డుపై పారుతుందని స్థానికులు చెబుతున్నారు.అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని ప్రజలు తెలిపారు. మురుగునీటి వల్ల దుర్వాసన రావడమే కాకుండా దోమలు ఈగలు పెరిగి డెంగ్యూ మలేరియా వంటి అంటు వ్యాధులు ప్రభులే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ నీరు రోడ్డుపై రాకుండా మూసుకుపోయిన మురికి కాలువలను శుభ్రం చేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలి

ఆలేరు ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు సజావుగా జరపాలని సంబంధిత అధికారులకు జిల్లా అడిషనల్



కలెక్టర్ వెంక రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మార్కెడి యార్డు లో ధాన్యాన్ని పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు మరియు ట్రాన్స్ఫరం విషయంపై నిర్వాహకులతో మాట్లాడారు. అక్కడే ఉన్న రైతులతో ప్రేమ శాతం మరియు క్లీనింగ్ విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు కోతలు ఎంత జరిగింది ఇంకా ఎంత ఫీల్డ్ ఉంది అనే విషయంపై రైతులతో మాట్లాడి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు తాసిల్దార్ ఆంజనేయులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పూర్ణచంద్రరావు సెంటర్ ఇన్చార్జి స్వామి, కార్యదర్శి శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లా అధ్యక్షులు గా గోద సంపత్ గౌడ్ నియామకం

భువనగిరి,ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి ) యాదాద్రి,భువనగిరి జిల్లా తెలంగాణ,గౌడ సంక్షేమ సంఘం,నూతన కమిటీలను ప్రకటించిన తెలంగాణ గౌడ విద్యార్థి,సంఘం రాష్ట్ర



అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం,జిల్లా అధ్యక్షునిగా గోద సంపత్ గౌడ్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు సంపత్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘాన్ని ఏక తాటిపైకి తెచ్చి,బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వ పరంగా గౌడన్నలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చేస్తానని తెలిపారు.ఈ కార్య క్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ,సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్ మల్లం శివ గౌడ్ పవన్ గౌడ్,సంతోష్ గౌడ్ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

ఆలేరు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఎండ తీవ్రత ఇబ్బంది



కలుగుతున్న సందర్భంగా దృష్టిలో ఉంచుకొని శనివారం గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నికిత మహేందర్ గౌడ్ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున నీళ్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు ఎండ దెబ్బ తగలకుండా చూసుకొని పనిచేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మంగమ్మ, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

## జీకే తండాలో ఉపాధి హామీ పనుల పరిశీలన

– కార్మికులకు నీరు నీడ ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు కల్పించాలి: ఏపీఓ పోశెట్టి



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 24** ఇందల్వాయి మండల కేంద్రంలోని జీకే తాండ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీఓ పోశెట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా పని స్థలాల్లో పరిస్థితులను సమీక్షించిన అనంతరం కార్మికుల కోసం అవసరమైన సదుపాయాలపై ఆయన దృష్టి సాదించారు. పనిచేస్తున్న కార్మికులకు తప్పనిసరిగా మంచినీటి సదుపాయం కల్పించాలని. అలాగే ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అందుబాటులో ఉంచాలని ఏపీఓ పోశెట్టి సూచించారు అదేవిధంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కార్మికులకు నీడ ఏర్పాటు గ్రామపంచాయతీ నుంచి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ శిరీష మహిపాల్ స్పందిస్తూ ప్రస్తుతం ఎండ వేడి దైవంగా ఉన్నందున కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. త్రాగునీరు నీడ వంటి సౌకర్యాలు వెంటనే కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత సుధీర్ వాడు నెంబర్లు రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇందల్వాయి ఆడపడుచుకు సన్మానం





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 24** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన జగ్గా సాయిలు కూతుర్ని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలంలోని సముద్రాలింగాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి రాజారామ్ ను పెళ్లి చేసుకున్న కమ్మరి గంగ సాయవ్వ రాజారామ్ నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైనా మా గ్రామ ఆడ పడుచు అయిన గంగా సాయవ్వ తొలి సారి ఇందల్వాయి గ్రామానికి వచ్చిన శుభ సందర్భంగా ఇందల్వాయి మాల సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారామ్ దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పాశం చిన్న నరసింహులు, ప్రధాన కార్యదర్శి తుమ్మల నరేష్, మాజీ సర్పంచ్ పాశం కుమార్, మాజీ సలహాదారు పూజ్యం రవికుమార్, పిఎసిఎస్ సింగిల్ విండో డైరెక్టర్ నామాల గంగాధర్ మాదిగ, తలారి రాజు, దాసరి అంజయ్య, కమ్మరి నాంపల్లి, తుమ్మల చిన్న నరసయ్య, దాసరి శంకర్, ఉండ్రుగు పెద్ద గంగారం, సూపర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ అమరవీరుల పిల్లల

## చదువుల కొరకు చెక్కు పంపిణీ: డీజీపీ



**ప్రజా జ్యోతి. బోధన్ ఏప్రిల్ 25.** నిజాంబాద్ జిల్లాలో అక్టోబర్ 18న మరణించిన సిసిఎస్ పోలీస్ కానిస్టేబుల్ ఎడపల్లి ప్రమోద్ కుమార్ పిల్లల విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం అందించిన టెర్మినార్స్ గ్రూప్ సీఎం డి ఎస్ సి రెడ్డి ఉదారత ప్రశంసనీయమైంది శనివారం రోజున డిసిపి కార్యాలయంలో రాష్ట్ర బిజెపి శశిధర్ రెడ్డి ఐపీఎస్ గారి చేతుల మీదుగా ప్రమోద్ కుమార్ పిల్లల ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన చెక్కును అందజేశారు ఎస్సీ రెడ్డి తండ్రి బోధన్ పట్టణంలో డిఎస్పీగా సేవలందించారు సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి సహాయం అందించాలని చెప్పగానే ఎస్సి రెడ్డి వెంటనే స్పందించి సహకరించడం ఆయన మనసు గొప్పతనాన్ని చూపిస్తుందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అమరవీరులు చేసిన త్యాగాలకు ఎప్పటికీ మర్చిపోమని వారి కుటుంబాలకు సాధ్యమైనంతవరకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన తెలిపారు ఈ సందర్భంగా నిజాంబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఐపీఎస్ పోలీస్ అధికారులు మరియు తదితరులు అందరు పాల్గొన్నారు

### ఆర్యవైశ్య సంఘం

## ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):** ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవీ అమ్మవారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నట్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాలకిషన్ హర్షం వ్యక్తం చేశారు.శనివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ తో పాటు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవీ అమ్మ వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం శుభపరిణాని, తమ చిరకాల వాంచను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్యవైశ్య జాతి రుణ పడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పెట్ గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి మోటూరి రాజు,నాగిరెడ్డిపేట్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సతీష్,ప్రధాన కార్యదర్శి బాల్ నాగయ్య,సెక్రటరీ దిగంబర్ తో పాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

– మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్25 (ప్రజాజ్యోతి):** రానున్న రోజుల్లో గర్భాశయ క్యాన్సర్ లాంటి వ్యాధుల నివారణ కోసం 14 సంవత్సరాల నిండిన బాలికలకు తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించాలని మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్ సూచించారు.శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాల నిండిన బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై ఎటువంటి అపోహలు అవసరం లేదని,మండలంలోని 14 సంవత్సరాల నిండి,15 సంవత్సరాలు పూర్తికాని బాలికలు ప్రతి ఒక్కరు తప్పని సరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని దీంతో గర్భాశయ క్యాన్సర్ లాంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. శనివారం 20 మంది బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. కావున మండలంలోని 14 సంవత్సరాలు నిండిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పెట్ గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,నాగిరెడ్డిపేట్ గ్రామా సర్పంచ్ మన్నే వెంకటి, సూపర్వైజర్ సునంద, సుభాషిణి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారుద.

### బాల్కొండ మండలంలో

# ముగిసిన జనగణన శిక్షణ తరగతులు



**ప్రజా జ్యోతి, బాల్కొండ:** జనగణన 2027 ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేటర్లు కు మరియు సూపర్వైజర్లకు బాల్కొండ మండలంలో రెండు విడతల శిక్షణ తరగతులతో శిక్షణ కార్యక్రమాలు పూర్తయినాయని చార్జ్ ఆఫీసర్ మండల తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.ఈ శిక్షణలో భాగంగా ఇళ్ల జాబితా, జనాభా లెక్కల సేకరణపై సిబ్బందికి అవగాహన కల్పించారు.తొలిసారిగా పేపర్ రహితంగా, మొబైల్ అప్లికేషన్ ద్వారా జనగణన జరగనుండటంతో, ఎన్యూమరేటర్లకు మొబైల్ యాప్ వాడకంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చాశీ అన్నారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ చార్జర్ ఆఫీసర్ బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ జనగణనలో ఎన్యూమరేటర్స్ పాత్ర కీలకం అని, గృహ గణన, గృహ జాబితా తయారు చేయడం చాలా ముఖ్యమైన మొదటి కర్తవ్యమని తెలిపారు. ఆ ప్రక్రియను పకడ్బందీగా, తప్పులు లేకుండా చేయాలని అన్నారు. మొదటిసారిగా పేపర్ వాడకుండా మొబైల్ యాప్ ద్వారానే జనగణన జరుగుతుందని వారు వెల్లడించారు.గ్రామాలలో ఇండ్ల జాబితా, గ్రామ వివరాలు నమోదు చేయడంలో కార్యదర్శులు సహకరిస్తారని తెలిపారు. వారి సహకారంతో తప్పులు లేకుండా జనాభా లెక్కలు తయారు చేయాలని సూచించారు. మొదటి దశలో ఈ క్రింది విధంగా వివరాలు నమోదు చేస్తారు.ప్రాంతంలో ఉన్న అన్ని ఇండ్లను గుర్తించి,వాటి వివరాలు నమోదు చేయడం.ఇళ్ల సంఖ్య, నిర్మాణం, సౌకర్యాలు నీరు, విద్యుత్, మరుగుదొడ్డి మొదలైన వాటి గురించి సమాచారం సేకరించడం జరుగుతుందని ఆయనఅన్నారు.చివరగా సూపర్వైజర్స్ మరియు ఎన్యూమరేటర్స్ లచే సేవా భావ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.వారు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిజాయితీగా బాధ్యతాయుతంగా వినయంగా మర్యాదగా,పారదర్శకంగా , ఓర్పుతో కచ్చితంగా సమాచారాన్ని సేకరిస్తామని ప్రమాణం చేశారు.ఈ శిక్షణా శిబిరంలో ఫీల్డ్ ట్రైనర్లు నరేందర్, ఐలాపురం రాజు, జూనియర్ అసిస్టెంట్ సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో గర్భిణీకి ఏ నెగిటివ్ రక్తం అందజేత

– ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా పర్ష వెంకటరమణ

– మూడు రోజుల నుండి రక్తం దొరకక ఇబ్బందులు పడ్డ గర్భిణీ మహిళ

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 25. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ మహిళ రాజ్యలక్ష్మి (28) కి ఏ నెగిటివ్ రక్తం అవసరమని డాక్టర్లు తెలియజేయడంతో మూడు రోజులుగా కుటుంబ సభ్యులు ప్రయత్నించినప్పటికీ వారికి కావాల్సిన ఏ నెగటివ్ రక్తం దొరకపోవడంతో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని గండిమాసానిపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పర్ష వెంకటరమణ 28 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో తోటి వారికి సహాయం చేయాలనే మంచి ఆలోచన కొంత మందికి మాత్రమే ఉంటుందని,ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేయడమే కాకుండా ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్న రక్తదాత వెంకటరమణను అభినందించడం జరిగింది,నిస్వార్థంగా సేవ చేస్తూ ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దోమల నివారణతోనే మలేరియాకు అడ్డుకట్ట

– మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్25 (ప్రజాజ్యోతి):** దోమల వ్యాప్తిని అరికట్టడంతో మలేరియా వ్యాధి నివారణకు అడ్డుకట్ట వేయవచ్చని నాగిరెడ్డిపేట్ మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్ తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధి ముఖ్యంగా దోమల ద్వారా మాత్రమే వ్యాపిస్తుందని దోమల వ్యాప్తిని అరికట్టడంతోనే మలేరియా వ్యాధిని నివారించవచ్చని, మలేరియా వ్యాధికి ముందస్తు రాడికల్ చికిత్స ద్వారా మరణాలను తగ్గించవచ్చన్నారు. ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రైడేను పాటించాలని,ఇంటి ఆవరణలో కానీ మనం ఉపయోగించే కుళాయిలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం మలేరియా వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలోసూపర్వైజర్ సునంద, సుభాషిణి, అనిల్ మరియు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డి నియోజక

## అభివృద్ధిపై ఎమ్మెల్యే కలెక్టర్ సంయుక్త సమీక్ష




**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 25. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ "రైతే రాజు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలి. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా తార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలి" అని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ కి సూచించారు."ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం మనందరి బాధ్యత. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్య అందించాలి. 'బడిబాట' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించి, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలి. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి" అని పిలుపునిచ్చారు.గ్రామాలు, మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "తాగునీటి పైప్‌లైన్లు ధ్వంసమై సరఫరాకు ఆటంకం కలుగుతోంది. ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలి. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సరిపడా మంచినీరు అందించాలి" అని సూచించారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ "ఎమ్మెల్యే సూచనల మేరకు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడికి చేరేలా చూడాలి" అని అన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం కలిసి పనిచేస్తే కామారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పథకం

## పనులను పరిశీలించిన ఎంపీడిఓ



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** మండల కేంద్రం ఏర్గట్లలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను మండల పరిషత్ అధికారి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా పథకమునకు సంబంధించి వర్క్ సైట్ , కూలీల వివరములు, త్రాగునీటి సరఫరా , షేడ్ నెట్ ఏర్పాటు చేయడం ,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ ,ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు వేసవి కాలంలో కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ,మేట్స్, కూలీలు పాల్గొనడం జరిగింది.

### తిమ్మక్‌పల్లిలో చరిత్ర

## సృష్టించిన నూతన పాలకవర్గం

ఎన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కాలువ విస్తరణ పనులకు శ్రీకారం





**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి,** కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోని కందకం/కాలువ విస్తరణ పనులను నూతన గ్రామ పాలకవర్గం చారిత్రాత్మకంగా చేపట్టి పూర్తి చేయించడం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంటోంది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో చెరువు నుంచి వచ్చే నీరు సక్రమంగా పారేందుకు కాలువను వెడల్పు చేసి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయించారు.గత కొన్నేళ్లుగా కాలువ ఇరుకుగా ఉండటం వల్ల వర్షాకాలంలో నీటి పారుదల సమస్యలు తలెత్తుతూ రైతులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో నూతన పాలకవర్గం ముందడుగు వేసి కాలువ విస్తరణ పనులను చేపట్టింది. పనులు పూర్తికావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రాల లక్ష్మి, పరమేశ్వర్, వార్డ్ సభ్యులు సురేష్, యాదగిరి, స్వర్ణ, యాదయ్య, లతా, లక్ష్మి, భానుమతి పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు సాయిలు, పోశారాం, బాలయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి కోసం నూతన పాలకవర్గం తీసుకుంటున్న చర్యలను గ్రామ ప్రజలు అభినందిస్తూ, "ఇప్పటివరకు ఎవరూ చేయని పనులను ప్రస్తుత పాలకవర్గం చేసి చూపుతోంది" అని కొనియాడారు. కాలువ విస్తరణతో చెరువు నీటి పారుదల మెరుగుపడి, వ్యవసాయ భూములకు మేలు కలగడంతో పాటు గ్రామ పరిసరాల్లో నీరు నిల్వ ఉండే సమస్యలు తగ్గనున్నాయని అధికారులు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా నూతన పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని సర్పంచ్ పేర్కొన్నారు.కావాలంటే దీన్ని ఇంకా ఫ్రంట్ పేజ్ స్టైల్‌లో మరింత ఆకర్షణీయంగా మార్చి ఇస్తాను.

### శంకరంపేటలో
## మలేరియా దినోత్సవం కార్యక్రమం



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మలేరియా వైద్యాధికారిణి డాక్టర్ నవ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మలేరియా నివారణ చర్యలపై ప్రజలకు వివరించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది, స్థానికులతో కలిసి పెద్ద శంకరంపేట వీధుల్లో ర్యాలీ నిర్వహించి వ్యాధి నిర్మూలనపై చైతన్యం కల్పించారు. దోమల పెరుగుదలను అరికట్టడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వైద్యుడు డాక్టర్ వికాస్, పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ పుష్పలత, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు...

## బస్సులు రోడ్డెక్కాయి.. కుట్రలు రోడ్డున పడ్డాయి!
### – డీసీసీ కార్యదర్శి బుడ్డ భాగ్యరాజ్



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 25 :** రాష్ట్ర ప్రభుత్వంపై ఎవరెన్ని కుట్రలు పన్నినా... ప్రజల ప్రయోజనాల ముందు అవి నిలవలేవని డిసిసి కార్యదర్శి బుడ్డ భాగ్యరాజ్ స్పష్టం చేశారు. ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాల మధ్య జరిగిన కీలక చర్చలు సఫలమయ్యాయని, పరస్పర అవగాహనతో సమస్యలకు పరిష్కారం కనుగొన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సానుకూల పరిణామాల ఫలితంగా, నేటి తెల్లవారుజామున నుంచే రాష్ట్రవ్యాప్తంగా బస్సు సర్వీసులు పునరుద్ధరించబడ్డాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే కుట్రలు ఎన్ని వచ్చినా ప్రజల మద్దతు, ప్రభుత్వ కట్టుబాటు ముందు అవి నిలవవని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇకపై ప్రజా సేవల విషయంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రజల అవసరాలే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు.

### ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో
## పెద్దమ్మ తల్లి ఆలయం ప్రారంభోత్సవం



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 25 :** తూప్రాన్ పట్టణంలో భక్తి జోష్ తారాస్థాయికి చేరింది. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం అద్భుతమైన ఊరేగింపు నిర్వహించారు. పట్టణంలోని శివాలయం నుంచి పెద్దమ్మ ఆలయం వరకు అమ్మవారిని ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. డీజే, డప్పులు, చాపుల్ల నాదంతో గంభీరంగా సాగిన ఈ ఊరేగింపు భక్తుల ఉత్సాహంతో కళకళలాడింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై పెద్దమ్మ తల్లి" నినాదాలతో ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపేశారు. ఏప్రిల్ 27, 28, 29 తేదీల్లో అమ్మవారి ప్రతిష్ట మహోత్సవం, బోనాలు, హోమాలు ప్రత్యేక పూజలు, అలాగే ప్రతి రోజు మహా అన్నప్రసాదం వితరణ జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి
### – మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి
### – కొంపల్లిలో వైభవంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపన





**మెదక్ (ప్రజాజ్యోతి ) 25:** పాపన్నపేట్ మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి. పాల్గొని గ్రామదేవతలు శ్రీ దుర్గాదేవి, పెద్దమ్మ తల్లి, గంగమ్మ దేవి, భూలక్ష్మి దేవి, నవగ్రహ, పోచమ్మ దేవి, నల్లపోచమ్మ దేవి, కాళికా దేవి, ఎల్లమ్మదేవి, లింగామయ్య కాటమయ్య దేవతల విగ్రహాల త్రయాహీనక యాగ ప్రతిష్ఠాపన పూజలు, హోమంలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా, శాంతి సమృద్ధులతో ఉండాలని ఆకాంక్షించారు. మన సంప్రదాయాలు, ఆచారాలు గ్రామీణ సంస్కృతికి ప్రతీకలని, గ్రామదేవతల పూజలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కొంపల్లి గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఈ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అమ్మవార్ల కటాక్షంతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జుకంటి పాపయ్య ఉప సర్పంచ్ పెంటయ్య, పాపన్నపేటమండల మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి నాయకులు తిరుపతి రెడ్డి, సోములు, వెంకటేశం, అంథోని బద్రి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి
## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత
### – బీఆర్ఎస్ నాయకుడు ఏర్పుల మహేష్ చేతుల మీదుగా పంపిణీ

**కొమురవెల్లి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):-** జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితో కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన మాక్యల రిత్విక తండ్రి: ఆంజనేయులుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 12,000 ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేష్ అందజేశారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని బాధిత కుటుంబానికి సూచించారు. అలాగే బాధిత కుటుంబానికి అండగా నిలిచి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు సభ్యుడు గజ్జె వెంకటేష్ పాల్గొన్నారు.



# నర్సాపూర్ మున్సిపాలిటీకి రూ.15 కోట్లు.!
### – ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
### – ఘనంగా ఇందిరమ్మ గృహ ప్రవేశాలు.. నారాయణపూర్‌లో 'బడిబాట' ప్రారంభం







**నర్సాపూర్, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ పట్టణ రూపురేఖలను మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పురపాలక సంఘం పరిధిలో నగరాభివృద్ధి పథకం కింద రూ. 15 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నర్సాపూర్‌లో విస్తృతంగా పర్యటించి, పలు సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌తో కలిసి ఆయన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

**రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి**

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు సేవాభావంతో పనిచేయాలని, ప్రజల శ్రేయస్సే పరమావధిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. "నర్సాపూర్ పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించాం. రాజకీయాలకు అతీతంగా ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. వేసవి నేపథ్యంలో పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా కౌన్సిలర్లు, అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

**సొంతింటి కల సాకారం**

పర్యటనలో భాగంగా 4, 6 వార్డుల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. లబ్ధిదారులు దుద్దాల దుర్గమ్మ, మహమ్మద్ షకీరా బేగంల గృహాల వద్ద మంత్రి పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి సాదరంగా గృహప్రవేశం చేయించారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

**సర్కారీ బడులను బలోపేతం చేస్తాం**

నారాయణపూర్ గ్రామంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా 'బడిబాట' కార్యక్రమానికి మంత్రి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో విద్యా ప్రమాణాలను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ రాజయాదవ్, గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి, వివిధ మండలాల తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతోనే పేదలకు 'గృహ' యోగం!
### – పదేళ్ల బీఆర్ఎస్ మోసాన్ని చెరిపేస్తున్న కాంగ్రెస్ సర్కార్
### – వచ్చే ఏడాది మరో 2,500 ఇళ్లు మంజూరు: మంత్రి వివేక్ వెంకటస్వామి.!



**నర్సాపూర్, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** "గత పాలకులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పదేళ్లపాటు నిరుపేదలను నమ్మించి వంచించారు. కానీ, మా ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ తీసుకొచ్చింది" అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. శనివారం నర్సాపూర్‌లో మున్సిపల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి, లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్నారు.

**పక్కాగా ఇళ్ల నిర్మాణం.. బిల్లులకూ లైన్ క్లియర్!**

నియోజకవర్గంలో ప్రస్తుతం 3,500 ఇళ్ల నిర్మాణం వేగంగా సాగుతోందని, మొదటి విడతలో రాని వారు ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా ఇచ్చారు. వచ్చే ఏడాది మరో 2,500 ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. 600 చదరపు అడుగుల్లోపు ఇల్లు నిర్మించుకుంటే బిల్లులు వెంటనే జనరేట్ అవుతాయని, జాప్యం లేకుండా చూసేందుకు మంత్రి పొంగులేటి త్వరలో కలెక్టర్లతో సమీక్ష నిర్వహిస్తారని వెల్లడించారు.

**కార్యకర్తలే సైనికులు కావాలి**

సొంతంగా ఇల్లు కట్టుకోలేని నిస్సహాయులకు కాంగ్రెస్ కార్యకర్తలు అండగా నిలబడి, ఇల్లు పూర్తి చేయించే బాధ్యత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇళ్లే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో రాజకీయ సెగ.. మంత్రి, ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం!
### – కళ్యాణలక్ష్మీ వేదికపై రసాభాస.. పరస్పర నినాదాలతో హోరెత్తిన ప్రాంగణం
### – పంపిణీ నిలిచిపోయిన చెక్కులు.. సముదాయించేందుకు కలెక్టర్ విఫలయత్నం





**నర్సాపూర్, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి నర్సాపూర్ పర్యటన రాజకీయ రణరంగంగా మారింది. పట్టణాభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం, సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వివేక్, స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మధ్య చోటుచేసుకున్న తీవ్ర వాగ్వాదం ఉద్రిక్తతకు దారితీసింది.

**ప్రశ్నలతో మొదలై.. నిందలతో ముగిసి..**

సభా వేదికపై ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా మహిళలకు రూ. 2500 సాయం ఎప్పుడు అందిస్తారని మంత్రిని ప్రశ్నించారు. దీనిపై మంత్రి వివేక్ స్పందిస్తూ.. "గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని వేల కోట్ల అప్పుల్లో ముంచడం వల్లే ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి" అని ఘాటుగా సమాధానమిచ్చారు. అంతేకాకుండా, గతంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు, నాటి ప్రభుత్వ నిర్వాకమే కారణమని మంత్రి వ్యాఖ్యానించడంతో ఒక్కసారిగా వివాదం రాజుకుంది. మంత్రి వ్యాఖ్యలతో ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు 'జై కేసీఆర్' అంటూ నినాదాలు ప్రారంభించగా, పోటీగా కాంగ్రెస్ కార్యకర్తలు 'జై కాంగ్రెస్' అంటూ గొంతు కలిపారు. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగి పరిస్థితి అదుపు తప్పుతుండటంతో కలెక్టర్ ప్రతిమా సింగ్ జోక్యం చేసుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. వేదికపైనే ప్రజాప్రతినిధులు పరస్పరం వాదించుకోవడంతో చెక్కుల పంపిణీ సజావుగా సాగక, లబ్ధిదారులు ఇబ్బందులకు గురయ్యారు. మొత్తానికి మంత్రి పర్యటన ప్రశాంతంగా మొదలైనా.. రాజకీయ విమర్శలతో ముగియడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

### ప్రపంచ కార్మిక దినోత్సవం
## మేడే వారోత్సవాలని జయప్రదం చేయాలి
– గ్రామ గ్రామాన ఎర్రజెండాలను ఎగరవేయాలి – సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు



**సిద్దిపేటఅర్బన్ ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):-** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వారోత్సవాలను విజయవంతం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. శనివారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సిఐటియు సిద్దిపేట నియోజకవర్గం స్థాయి సమావేశానికి చుక్కారాములు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే మే ఒకటో తేదీన ప్రపంచవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన దినంగా మనం జరుపుకుంటున్నాం. 1886 సంవత్సరానికి పూర్వం ప్రపంచవ్యాప్తంగా 18 గంటల పని విధానం అమల్లో ఉండేదని నాడు కార్మిక వర్గం శ్రమ దోపిడి నుండి విముక్తి చేయడానికి మొట్టమొదటిసారిగా అమెరికా నడిబొడ్డులో హే మార్కెట్లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పెట్టుబడిదారి వర్గానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సందర్భంగా వారిపై విరోచితంగా మార్పులు జరపడం మూలంగా ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. వారి స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాటాల్లోకి వచ్చారని దీన్ని చూసినా పెట్టుబడిదారు వర్గం వెనక్కి తగ్గి 8 గంటల పని విధానాన్ని అమలు చేస్తామని చెప్పారన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఎనిమిది గంటల పని విధానం ప్రపంచ వ్యాప్తంగా అమలవుతుందని నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల రద్దుతో మేడే పోరాట స్ఫూర్తికి విఘాతం కలిగించే పద్ధతిలో చట్టంలో మార్పు చేసిందని ఆనాటి పరిస్థితులే మళ్ళీ తిరిగి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని అన్నారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా పెట్టుబడుదారులకి మలచడానికి మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇలాంటి విధానాన్ని కార్మిక వర్గం ఐక్యతతో వెనక్కి కొట్టాలని పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల సందర్భంగా జరుగుతున్న క్రీడోత్సవాలు సంస్కృతిక కార్యక్రమాలను కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మేడే రోజున గ్రామ గ్రామాన వాడవాడల జెండా ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల కనకయ్య జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వందనలో హై రిస్క్ ప్రసవం
### – తల్లిబిడ్డలు క్షేమం
### – వైద్యురాలికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్25(ప్రజాజ్యోతి):-** గుండె సంబంధిత సమస్యతో ఉండి ప్రసవం కోసం వచ్చిన నిండు గర్భిణికి శ్రీ వందన వైద్యురాలు బొజ్జ వందన హై రిస్క్ ప్రసవం చేశారు. ఆస్పత్రి మేనేజర్ నాగారాజు మాట్లాడుతూ గర్భిణి గతం నుండి వైద్య పరీక్షలు నిర్వహించుకుంటున్న ఆస్పత్రి వైద్యులు హైదాబాద్ పట్టణానికి వెళ్లాలని సూచించడంతో సిద్దిపేటలోని శ్రీ వందన ఆసుపత్రి ని సంప్రదించడంతో గర్భిణి రిపోర్టులు పరిశీలించి హై రిస్క్ ప్రసవం గుర్తించడం జరిగిందని అన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి శనివారం నిండు గర్భిణికి హై రిస్క్ ప్రసవం నిర్వహించామని మగ బిడ్డకు జన్మనివ్వగా తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. వైద్యురాలు బొజ్జ వందన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని కంటే తక్కువ ఖర్చుతో హై రిస్క్ ప్రసవాలు నిర్వహించి ప్రజల్లో సుస్థిర స్థానం పొందుతున్నట్టు తెలిపారు. ఈ నెలలో నాలుగు సాధారణ ప్రసవాలు నిర్వహించామని.. హెచ్ఐవీ, హిస్టోరక్టమీ వీడీఆర్ఎల్ కలిగిన ప్రసవాలు, ట్యూబెక్టమీ వంటి రిస్క్ కేసులను తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా హై రిస్క్ ప్రసవాన్ని నిర్వహించి తల్లిబిడ్డను క్షేమంగా అందించిన వైద్యురాలు బొజ్జ వందన, ఆస్పత్రి సిబ్బందికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జనాభా స్వీయ గణనలో ముందుండాలి

**– అదనపు కలెక్టర్ వెంకటాచారి పిలుపు**





**వికారాబాద్, ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి):** జిల్లాలోని అధికారులు, ఉద్యోగులు, విద్యావంతులందరూ జనాభా స్వీయ గణనలో తప్పని సరిగా పాల్గొనాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో జూమ్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనాభా స్వీయ గణన ప్రక్రియ ఈ నెల 26 నుంచి మే 10 వరకు పోర్టల్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వీయ నమోదు చేసుకుని ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా దేశ ప్రగతికి తోడ్పడాలని సూచించారు. నమోదు అనంతరం ఫోన్‌కు వచ్చే ఎస్ఇఐడీని భద్రంగా ఉంచుకుని, ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్‌కు అందజేయాలని చెప్పారు. అందించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో సిపిఓ వెంకటేశ్వర్లు, డీఈఓ రేణుకా దేవి, డిపిఓ జయసుధ, మెప్మా పిడి రవికుమార్, మాస్టర్ ట్రైనర్ వీరకాంతం తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి రామ్ మందిర్ దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**– ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 లోని శ్రీ మహంకాళి రామ మందిర్ దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా బాబురావు సభ్యులుగా విపిన్ అగర్వాల్ రఘు సింగమనేని మల్లాది రమాకాంత్ రెడ్డి అమర వాణి మేక పెద్దోళ్ల విజయలక్ష్మి, రామేశ్వరం ధర్మరాజు,ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ప్రణీత్ ఈఓ వెంకన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు విజయ్ కంది శ్రవణ్ రెడ్డి గణేష్ నాయక్, రమేష్ నాయక్, మురళి ముదిరాజ్ విసు సాగ శ్రీధర్, గంగ వాసు నాయక్, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# మారేడ్‌పల్లిలో కెరీర్ గైడెన్స్ సెమినార్

**– ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీగణేష్**





**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** "లక్ష్యం స్పష్టంగా ఉంటే విజయం తథ్యం" అనే నినాదంతో 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం మారేడ్ పల్లి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం కెరీర్ గైడెన్స్ సెమినార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బద్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్తేజపరిచేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ అనంతరం సరైన ప్రణాళికతో కష్టపడి చదివితే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. యువత భవిష్యత్తుకు ఇలాంటి కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు ఎంతో అవసరమని, సరైన మార్గదర్శకత్వం విజయానికి కీలకమని పేర్కొన్నారు. "గురువు లేని విద్య నిరుపయోగం. ప్రతి ఒక్కరికీ ఒక మార్గదర్శకుడు అవసరం" అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బద్రీనాథ్ యాదవ్‌ను ఆయన అభినందించారు. సెమినార్‌లో వివిధ రంగాల నిపుణులు పాల్గొని విద్యార్థులకు కెరీర్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

# వెర్చ్ కన్సల్టింగ్‌కు బెస్ట్ హెచ్‌ఆర్ కన్సల్టింగ్ పార్ట్నర్ అవార్డు




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** ప్రతిష్టాత్మక నెక్స్ట్‌జెన్ ఫార్మా సమ్మిట్ అండ్ అవార్డ్స్‌లో బెస్ట్ హెచ్‌ఆర్ కన్సల్టింగ్ పార్ట్నర్ – ఫార్మా ఇండస్ట్రీ అవార్డును వెర్చ్ కన్సల్టింగ్ ఎల్ఎల్‌పీ వ్యవస్థాపకుడు డాక్టర్ చిక్కాల వేణు గోపాలరావుకు మాధాపూర్ హైటెక్స్‌లో ఆరోగ్య, వైద్య ఌ కుటుంబ సంక్షేమ,సైన్స్ ఌ టెక్నాలజీ మంత్రి దామోదర రాజ నర్సింహ అందజేశారు. ఈ సందర్భంగా చిక్కాల వేణుగోపాలరావు మాట్లాడుతూ...ఈ గుర్తింపు మా భాగస్వాములకు,క్లయింట్‌కు అనుకూల హెచ్‌ఆర్ పరిష్కారాలు అందించాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. మా భాగస్వామ్య సంస్థల అభివృద్ధికి చేస్తున్న కృషికి ఇది ఒక గుర్తింపు అన్నారు. ఈ సంస్థ 2019లో స్థాపించబడింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న వెర్చ్ కన్సల్టింగ్ ఎల్ఎల్పీ, ఎగ్జిక్యూటివ్ సెర్చ్, లీడర్‌షిప్ హైరింగ్,కంపెన్సేషన్ బెంచ్‌మార్కింగ్, స్ట్రాటజిక్ హెచ్‌ఆర్ అడ్వైజరీ వంటి ప్రత్యేక సేవల ద్వారా గుర్తింపు పొందింది. ఏపీఐ, ఫార్ములేషన్స్, రెగ్యులేటెడ్ మార్కెట్లలో ప్రత్యేక భర్తీలో విశేష అనుభవం ఉంది. 16 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన హెచ్‌ఆర్ నిపుణుడైన డాక్టర్ వేణు గోపాలరావుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ పొందారు. ఉపాధి, కెరీర్ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా 27,000 మందికి పైగా యువతకు మార్గదర్శకత్వం వహించారు. కన్సల్టేటివ్,డేటా ఆధారిత విధానంతో వెర్చ్ కన్సల్టింగ్ దేశంలోని ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలలో తన విస్తృతిని పెంచుకుంటూ.. విశ్వసనీయ భాగస్వామిగా తన స్థానాన్ని మరింత బలపరుచుకుంటోంది.

# 15 రోజుల్లో రైతు నమోదు పూర్తి చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**






**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో రైతుల నమోదు ప్రక్రియను వచ్చే 15 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4 నుంచి 8 వరకు నిర్వహించనున్న రైతు వారోత్సవాలపై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు నమోదు కాని రైతులను గుర్తించి, మే 10లోపు అందరూ నమోదు అయ్యేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు భరోసా, రైతు బంధు వంటి పథకాలు పొందాలంటే రైతు నమోదు తప్పనిసరి అని తెలియజేయాలని చెప్పారు. పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు అనుసంధానంతో నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో సమన్వయ సమావేశాలు నిర్వహించి రైతు వారోత్సవాలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, నమోదు ప్రక్రియపై రోజువారీ నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ఇంకా అందని రైతులను గుర్తించి వారికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని, తూనిక యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, టార్పాలిన్లు, గోనె సంచులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో సన్న రకం వరి సాగును ప్రోత్సహించి కనీసం 30 శాతానికి పెంచాలని సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం, ఉద్యానవన పంటలు, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంతో పాటు నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. అధిక యూరియా వినియోగం వల్ల కలిగే నష్టాలను కూడా వివరించాలని సూచించారు. నకిలీ, అనధికారిక పత్తి విత్తనాల నియంత్రణ కోసం జిల్లా నుంచి మండల స్థాయి వరకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, వ్యవసాయ శాఖ అధికారులు ఇతర విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మీడియా విశ్వసనీయత పెంపుకు బాధ్యతాయుత పాత్ర అవసరం





**– కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో మీడియా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని మరింత బలపర్చేందుకు కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన మీడియా ప్రతినిధులకు మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం. 252లో పేర్కొన్న నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

మీడియా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన తెలిపారు. అలాగే, కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పారదర్శకతను పాటించాలని, ప్రజలలో మీడియాపై విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, కమిటీ సభ్యులు రవి శంకర్, రఘు, మల్లేశం, ప్రహ్లాద చారి, పాపి రెడ్డి, శ్రీనివాస్, ఏపీఆర్ఓ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ కోచింగ్ క్యాంప్

**ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురం చత్రపతి శివాజీ గ్రౌండ్‌లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి సెలవుల్లో పిల్లలు మరియు యువతకు క్రీడలు, ఫిట్‌నెస్, నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇలాంటి శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ శిబిరాలు పిల్లలలో శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. పిల్లలలో టాలెంట్ పెంపొందించడం, సెలవుల్లో ఖాళీగా ఉండకుండా సమయాన్ని ఉపయోగకరంగా వినియోగించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేయడం, శారీరక దృఢత్వం పెరగడం, క్రమశిక్షణ మరియు టీమ్‌వర్క్ నేర్చుకోవడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో స్పోర్ట్స్ కెరీర్‌కు కూడా ఇవి దోహదపడతాయని తెలిపారు. గతంలో తాను హుడా ఛైర్మన్‌గా ఉన్న సమయంలో ఈ స్థలాన్ని పార్క్‌గా కాకుండా ప్లేగ్రౌండ్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం గాయత్రి భవన్,డి.పి.ఎస్ గ్రౌండ్, వనస్థలిపురం ఫేజ్-4, శివాజీ గ్రౌండ్స్ వంటి ఐదు ప్లేగ్రౌండ్స్ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. వనస్థలిపురం,బి.ఎన్.రెడ్డి నగర్ ప్రాంతాల్లో ఉన్న పార్కులు మరియు ప్లేగ్రౌండ్స్ ఇతర ప్రాంతాల్లో లేవని, యువత కోసం దూరదృష్టితో వీటిని అభివృద్ధి చేశామని తెలిపారు. ఇప్పుడు అదే ప్రదేశాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహించడం ఆనందదాయకమని చెప్పారు. గత జీహెచ్ఎంసీ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో 13 స్విమ్మింగ్ పూల్స్ ఉండగా, ఎల్బీనగర్ నియోజకవర్గంలోనే మూడు స్విమ్మింగ్ పూల్స్ ఉండడం గర్వకారణమని పేర్కొన్నారు. 8 సంవత్సరాల వయస్సు నుంచి 80 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా పార్కులు, ప్లేగ్రౌండ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. నేటి యువతకు ఆడుకునే ప్రదేశాలు లేకపోవడంతో ప్లేగ్రౌండ్స్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం గతంలో పలు పోటీల్లో పాల్గొన్న పలువురు విద్యార్థి,విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి,అధికారులు అశోక్, నాగేందర్, వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,ఇతర నాయకులు, కోచ్‌లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తారానగర్ రోడ్డు విస్తరణ ప్రతిపాదనపై ప్రభుత్వానికి లేఖ రాస్తానన్న పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం తారానగర్‌లో ఎం పి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తారా నగర్ మార్కెట్ యాజమానులకు ఇచ్చిన నోటీసులు పరిశీలించి వ్యాపారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తారానగర్ మర్చంట్స్ అసోషియేషన్ సభ్యులు ఏం పీ కొండ ఈశ్వర్ రెడ్డి ని రవికుమార్ యాదవ్‌ని కలిసి పోచమ్మ గుడి నుండి హనుమాన్ గుడి వరకు 100 అడుగులు రోడ్డు విస్తరణ చేపట్టదలచడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతామని తెలియచేసారు. సుల్తాన్ బజార్ మరియు బేగం బజార్‌లగా తారానగర్ లోని ఈ మార్కెట్ కూడా మూడు తరాలుగా కొనసాగుతోందని.. ప్రతిపాదిత 100 అడుగుల రోడ్డు విస్తరణ ప్రణాళికతో చిన్న వ్యాపార యజమానులు,రోజువారీ కూలీలు,నివాసులు మరియు ఉద్యోగులు వంటి వేలాది కుటుంబాల జీవితాలపై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని అన్నారు. ప్రతిపాదిత 100 అడుగుల రోడ్డు విస్తరణ ప్రణాళికను 60 అడుగులకు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు వ్యాపారులు చేవెళ్ల ఎం.పి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి రవికుమార్ యాదవ్‌కు తెలియచేసారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టదలచిన రోడ్డు విస్తరణ వల్ల ఇక్కడి వ్యాపారుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని,ఎన్నో ఏళ్లుగా ఇక్కడే వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న వారి పొట్ట కొట్టడం సరికాదని అన్నారు. ప్రతిపాదిత 100 అడుగుల రోడ్డు విస్తరణ ప్రణాళికపై ప్రభుత్వం మరోసారి పునరాలోచించి, వ్యాపారులకు ఎటువంటి నష్టం కలగకుండా రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. ఇక్కడి స్థానికుల,వ్యాపారుల కష్టం తెలిసినవాడిగా వారికి ఏ అన్యాయం జరిగిన భారతీయ జనతా పార్టీ తరపున పోరాటానికి తాను ముందుంటానని,నా వంతు సహకారం ఎల్లప్పుడూ వారికి ఉంటుందని అన్నారు. స్థానిక ఎంపీ ప్రభుత్వానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నా తరపున ప్రభుత్వానికి లేఖ రాసి మీకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం చేస్తానని మీరంతా ధైర్యంగా పోరాటం చేస్తూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, దినేష్ బోరా,గోవింద్,అశ్విన్ జోషి,రామ్ సుఖ,రామ్ నివాస్,బచ్చు శ్రీనివాస్, మంగిలాల్, సత్యనారాయణ గౌడ్, మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# షూటింగ్ బాల్ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

**చేసిన మాస్ సంస్థ ఛైర్మన్ గట్ట్యా నాయక్**

**పేద క్రీడాకారులకు అండగా నిలుస్తూ ప్రతిభ చాటాలని పిలుపు**



**పరిగి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ ఆధ్వర్యంలో జిల్లా షూటింగ్ బాల్ జట్టుకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి పిల్లలకు అండగా నిలిచి, రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడలో క్రమశిక్షణతో పాటు దృఢ సంకల్పంతో ఆడితేనే మొదటి బహుమతి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవాలనే లక్ష్యంతో కృషి చేయాలని విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ సెక్రటరీ జరుప్లా శ్రీను నాయక్, లంబాడా పోరాట హక్కుల సమితి కార్యదర్శి ఌ భారత్ ముక్తి మోర్చా వర్కింగ్ ప్రెసిడెంట్ పాత్లావత్ గోవింద్ నాయక్, రవినాయక్, క్రీడాకారుల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేకత భయంతోనే పిఎసిఎస్ ఎన్నికల వాయిదా

**– నామినేషన్ విధానంపై డా.మెతుకు ఆనంద్ విమర్శలు**




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి) :** రాష్ట్రం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్) ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ విధానం అమలు చేయాలన్న ప్రభుత్వ యోచనపై విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. రైతాంగ వ్యతిరేకత భయంతోనే ప్రభుత్వం ఎన్నిక లను తప్పించుకుంటోందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న 908 పిఎసిఎస్ సంఘాల్లో చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ పోస్టులను నామినేషన్ ద్వారా భర్తీ చేయాల నడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఎన్నికైన పాలకవర్గాల వల్లే రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు సమర్థంగా అందుతాయని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా లోని పిఎసిఎస్ సంఘాలు రైతులకు కీలక సేవలు అంది స్తున్న నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించకపోతే రైతులకు నష్టం కలుగుతుందని హెచ్చరించారు. వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# మ్యాపింగ్ ప్రక్రియ సమర్ధంగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్, గంగారం వార్డులలో నిర్వహిస్తున్న ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. 2002 ఓటర్ జాబితాకు 2025 జాబితాను పరిగణలోకి తీసుకొని మ్యాపింగ్ ను చేపట్టాలని భూతు స్థాయి అధికారులకు కలెక్టర్ సూచించారు. మ్యాపింగ్ చేసే క్రమంలో ఎలాంటి పొరపాటులు జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వినయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి లు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ఏఐటియుసి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సాయిబాబా దేవాలయం నుండి రావి నారాయణరెడ్డి కాలనీ వరకు ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో యూనియన్ డ్రైవర్లు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చాలని తమ వంతు ఉడతా భక్తిగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎటూరి ఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడు ఎస్.కెనన్నేసాబ్, సహాయ కార్యదర్శి ముచ్చపోతుల రాము, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల వెంకటేష్ ఆటో యూనియన్ సభ్యులు ఏటూరి గోపాల్, పెండ్యాల శ్రీనివాస్, బండి వెంకటయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించిన మేయర్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 25( ప్రజాజ్యోతి )
రైతులు పండించిన పంటను మధ్య దళారులకు అమ్మి నష్టపోకుండా. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ రైతులకు సూచించారు. కరీంనగర్ లో శనివారం రోజు వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. వ్యవసాయ మార్కెట్ అధికారులు, పలువురు కార్పోరేటర్లు, రైతులతో



కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ధాన్యం రాశులకు పూజలు నిర్వహించి, కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడతూ... మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ వంటి కనీస సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తూకం విషయంలోనూ, గన్నీ బ్యాగుల లభ్యతలోనూ ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలన్నారు, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి నగదును వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల విక్రయించి నష్టపోకూడదని సూచించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి, ఎండబెట్టిన ధాన్యాన్ని వ్యవసాయ కేంద్రాల్లో విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కొంపెల్లి స్వేత రమన్, సోమిడి వేణు, అధికారులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# సీతనవమి .

వేములవాడ,ఏప్రిల్,25:ప్రజాజ్యోతి.
జనక మహారాజు పిల్లలు కలగనందున వశిష్ట మహర్షి ఆదేశానుసారము పుత్రకామిష్టి యాగం చేయగా వైశాఖ మాస శుక్లపక్షం నవమి తిది రోజున యాగం అయిపోయిన తర్వాత వశిష్ట మహర్షి ఆదేశంతో నాగలి







తో భూమి దున్నుతుండగా నాగ లి కఱ్ఱుకు పెట్టే తట్టుకొని నాగలి ఆగిపోగా తీసిచూడగా పసిడి వ ర్ణంతో దేదీప్యమానంగా వెలుగు లు చిందిస్తున్న ఒక ఆడబిడ్డ కని పించింది జనక మహారాజు ఇదే మహాభాగ్యంగా భగవంతుడు ఇ చ్చిన వరము గా ఆ పసిపాపను తెచ్చుకొని సంతోషముతో కూతు రుగా పెంచి పెద్ద చేసినారు యుక్త వయసొచ్చిన పిమ్మట జనక మహారాజ్ సీతా స్వయం వరం ఏర్పాటు చేసి స్వయంవరం లో శివధనస్సు విరి చిన వారికి అమ్మాయిని ఇస్తాను ప్రకటించగా విశ్వామిత్ర మహర్షి శిష్యులైన శ్రీ రామచంద్రుడు హరివిల్లు విరిచి సీతాదేవి ని పెండ్లి చేసుకొన్నాడు
వైశాఖ మాస శుక్లపక్షం నవమి తిథి రోజున సీతమ్మ పుట్టిన రోజు ను మనము సీతానవమి పండు గ జరుపుకుంటున్నాము
సీతామాతను భూమాత కూతు రుగా పూజించుకుంటాము సీతా రాములవారి భార్యగా ఎన్నో కష్ట నష్టాలు ఓర్చుకొని సహనంతో మహా ప్రతివ్రత గా మానవాళికి ఆదర్శమూర్తి గా ఉన్నారు . సీతానవమి రోజున పెళ్లికానివారు దంపతులమధ్య అన్యోన్యత లేని వారు సీతనవమి పూజ జరుపు కుంటారు.

# నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ప్రతినెలా పది కేజీల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్న సర్పంచ్

ఇల్లంతకుంట ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల నర్సక్కపేట గ్రామంలో పేదలకు ఉచితంగా ప్రతి ఒక్కరికి ప్రతి నెల 10 కేజీల బియ్యం అందజేస్తున్న సర్పంచ్ భేంద్రం శంకరమ్మ ఈ సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ.. గ్రామంలో నీరు పేదలకు ప్రతీ ఒక్కరికీ ప్రతి నెల 10 కిలోల జైశ్రీరామ్ బియ్యం ఐదు సంవత్సరాల పాటు అందజేయడం జరుగుతుందన్నారు, నన్ను గెలిపించిన ప్రజల ఋణం తీర్చుక్కుంటున న్నారు నేను చెప్పిన ప్రతి హామి నెరవేర్చుతానన్నారు, ఈ బియ్యం పంపిణీ సహయ కార్యక్రంలో మాజి సర్పంచ్ ముత్యం.తిరుపతి ,ఉప్పులేటి.ప్రశాంత్ , బద్దం.తిరుపతి రెడ్డి , దయాల.శేఖర్ గారాగటీ.తిరు పతి గార్లు లబ్దిదారులు, పలుగోన్నారు.

## కోనేరుపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

చొప్పదండి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):
చొప్పదండి మండలం కోనేరుపల్లి గ్రామంలో శనివారం ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గ్యాజంగి రాములు, ఐకేపీ సీసీ పర్శరాములు, గన్ను నర్సింహా రెడ్డి, మండవ వెంకట రమణ, ఉమెందర్, గోపాల్, వి ఓ ఏ నీలిమ, భారతి, మాజీ సర్పంచ్ తులసమ్మ, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.



# కరీంనగర్ కార్పొరేషన్ కో-ఆప్షన్ ఎన్నికల్లో బీజేపీ విజయం

## బండి సంజయ్ వ్యూహంతో ఐదు స్థానాల కైవసం

కరీంనగర్ కార్పొరేషన్, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి ) : కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కో–ఆప్షన్ ఎన్నికల్లో బీజేపీ గణనీయ విజయాన్ని నమోదు చేసింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యూహాత్మక రాజకీయాలతో మొత్తం ఐదు కో–ఆప్షన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు మొత్తం 38 మంది మద్దతు లభించగా, బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు కార్పొరేటర్లు సైతం బీజేపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం విశేషం. దీంతో బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ పోటీకి దూరంగా ఉండగా, బీఆర్ఎస్ ఓటింగ్‌లో బలహీనంగా కనిపించింది.బీజేపీ కో–ఆప్షన్ సభ్యుల గెలుపుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడ్డ సాధారణ కార్యకర్తలకు పదవులు ఇవ్వాలనే తన ఆదేశాలను ఎంపిక కమిటీ ఖచ్చితంగా అమలు చేసిందని తెలిపారు. ఈ నిర్ణయంపై బీజేపీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి.ఈసారి కో–ఆప్షన్ ఎంపికల్లో సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు స్పష్టమైంది. మైనార్టీ విభాగంలో పార్టీకి దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ముజీబ్ కుటుంబానికి అవకాశం ఇవ్వడం, మరో సీటును బల్బీర్ సింగ్‌కు కేటాయించడం ప్రత్యేకతగా నిలిచింది. పట్టణంలో సిక్కు సమాజ ప్రాధాన్యత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.అలాగే బొమ్మకల్ ప్రాంతానికి చెందిన సాధారణ కార్యకర్త నందన్ కుమార్‌కు కో–ఆప్షన్ పదవి ఇవ్వడం విశేషంగా మారింది. అత్యంత సామాన్య స్థితిలో ఉన్న ఆయనకు పదవి రావడం పట్ల ప్రజల్లో ఆశ్చర్యంతో పాటు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీకి అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు లభించిందని బీజేపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఎస్సీ మహిళా విభాగంలో చిగురు వెంకటమ్మకు అవకాశం కల్పించగా, వైశ్య సమాజానికి చెందిన కన్నె కృష్ణకు కూడా కో–ఆప్షన్ పదవి దక్కింది. వివిధ వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడంలో బీజేపీ విజయం సాధించిందని పార్టీ వర్గాలు అంటున్నాయి.మొత్తంగా ఈ ఎన్నికలు కరీంనగర్ రాజకీయాల్లో కీలక మలుపు తిప్పగా, బీజేపీ సాధారణ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల లోలోపల ఇతర పార్టీల్లోనూ ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.



# వడదెబ్బ నుంచి జాగ్రత్తలు తప్పనిసరి: డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్ హెచ్చరిక

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి; జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండ వడదెబ్బ (హీట్ వేవ్) కారణంగా కలిగే అనారోగ్య సమస్యలు, మరణాలను నివారించేందుకు ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి సూచించారు.
ప్రజలు పాటించాల్సిన ముఖ్య సూచనలు:
మధ్యాహ్నం 11 గంటల నుంచి 3 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దు బయటకు వెళ్లేటప్పుడు తలపై గుడ్డ/టోపీ ధరించి, గొడుగు వాడాలి
తరచుగా నీరు, ORS, మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకోవాలి తేలికపాటి, లేత రంగు దుస్తులు ధరించాలి పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి
ఎండలో ఎక్కువసేపు పని చేయకుండా మధ్యమధ్యలో విశ్రాంతి తీసుకోవాలి
వాహనాల్లో పిల్లలను ఒంటరిగా వదిలేయకూడదు మద్యం, అధిక కాఫీ, టీ వినియోగం తగ్గించాలి
వడదెబ్బ లక్షణాలు:
అధిక జ్వరం (శరీర ఉష్ణోగ్రత పెరగడం)
తలనొప్పి, తల తిరగడం
వాంతులు, అలసట
చర్మం ఎర్రబడడం, చెమటలు ఆగిపోవడం
ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు.
జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో హీట్ స్ట్రోక్ చికిత్సకు అవసరమైన సౌకర్యాలు, ORS మరియు మందులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.
చిన్న జాగ్రత్తలతోనే వడదెబ్బ ప్రమాదాలను నివారించవచ్చని ప్రజలకు డీఎంహెచ్‌వో సూచించారు.



# మద్దికుంటలో మే డే కరపత్ర ఆవిష్కరణ... కార్మికుల హక్కుల కోసం పిలుపు

ముస్తాబాద్, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పరిశ్రమ గ్రామం మద్దికుంటలో మే డే సందర్భంగా కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని విధానం కోసం పోరాడుతూ ఆరుగురు కార్మికులు అమరులైన విషయం స్మరించుకున్నారు. తెల్ల గుడ్డపై వారి రక్తపు మరకలు పడటంతో అది ఎర్రగుడ్డగా మారి, ఆ ఎర్రగుడ్డే నేటి కార్మికుల ఎర్రజెండాగా మారిందని పేర్కొన్నారు. మే డే రోజున ఆ ఎర్రజెండాను ఎగరవేయడం వెనుక ఉన్న చరిత్రను వివరించారు. 1996లో ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డులో భవన నిర్మాణ కార్మికుల నుంచి సేకరించిన నిధులను వారి సంక్షేమ పథకాల కోసమే వినియోగించాల్సి ఉండగా, ప్రభుత్వాలు వాటిని ఇతర అవసరాలకు మళ్లిస్తున్నాయని విమర్శించారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు బాధ్యతలు అప్పగించడం వల్ల కార్మికులకు నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం దాదాపు రెండు సంవత్సరాలు గడిచినా, కార్మికులకు సరైన సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. మద్దికుంట గ్రామంలోని కార్మికులు, కర్షకులు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు కలిసి మే డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గీస బిక్షపతి పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామ ప్రజలు, కార్మికులు, మహిళా సంఘ సభ్యులు దేవయ్య, పిట్ల రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# దాతల సహకారంతో 1831 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం

వేములవాడ,ఏప్రిల్,25:ప్రజాజ్యోతి.
ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటిఅన్నదాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టిన రోజు పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్య క్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించా లని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్ ప్రతాప నటరాజు పొలాస రాజేందర్ మఠం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు




## పోతుగల్ పీహెచ్సీలో ప్రపంచ మలేరియా దినోత్సవం ఘనంగా నిర్వహణ

ముస్తాబాద్, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి):
ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని పోతుగల్ పీహెచ్సీలో జిల్లా వైద్యాధికారి రజిత , పోతుగల్ వైద్యాధికారి డాక్టర్ హఫీజ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మలేరియా వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సంపత్ , నహిమ , డెమో ఆఫీసర్ రాజకుమార్ , PHN జ్యోతి , HEO భూమయ్య , మోహన్ , హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్ , ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మలేరియా ఒక దోమల ద్వారా వ్యాపించే ప్రమాదకర వ్యాధి అని, దీన్ని పూర్తిగా నియంత్రించడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, చెత్తను సక్రమంగా పారవేయడం, దోమల పెరుగుదలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రిపూట దోమజాలాలు ఉపయోగించడం, పూర్తి చేతుల దుస్తులు ధరించడం వంటి చర్యలు పాటించాలని వివరించారు. అలాగే జ్వరం, వణుకు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, ఆలస్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. మలేరియా నిర్మూలనలో ఆరోగ్య సిబ్బంది మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని అధికారులు పిలుపునిచ్చారు.




## వడదెబ్బతో మృతి చెందిన కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ

చొప్పదండి, ఏప్రిల్ 25 ( ప్రజాజ్యోతి):
చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందినలింగంపెల్లి నాగరాజు ఇటీవల వడదెబ్బతో మృతి చెందగా తన కుటుంబాన్ని కాట్నపెల్లి మాజీ ఎంపీటీసీ, ప్రస్తుత వార్డ్ మెంబర్ కట్టెకోల తార లక్ష్మణ్ శనివారం పరామర్శించి 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందించారు. మానవత దృక్పథాలతో మనిషికి తలో చెయ్ వేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఇటీవల నమోదైన అధిక ఉష్ణోగ్రతల కారణంగా నాగరాజు వడదెబ్బకు గురై మృతి చెందడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ మానవతా దృక్పథంతో స్పందించారు. ఈ సందర్భంగా తార లక్ష్మణ్ మాట్లాడుతూ నాగరాజు కుటుంబానికి తమవంతు సాయంగా ఈ బియ్యం ఇస్తున్నామని, ఈ కుటుంబం ఆర్థికంగ వెనుక బడిన కుటుంబం అని, ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఆ కుటుంబం ను ఆదుకోవాలని, భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడా స్పందించి వడదెబ్బ మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు.

## 1098 సమాచారంతో బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు...

.. ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డిపల్లె గ్రామంలో శనివారం జరగనున్న బాల్య వివాహాన్ని 1098 సమాచారంతో అందడంతో ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ సుజాత ,ఐసిడిఎస్ సిరిసిల్ల సిడిపిఓ ఉమారాణి, సూపర్వైజర్ వనిత ,పిసిపిఓ కవిత, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ స్రవంతి, సఖి సెంటర్స్ పోలీస్ సిబ్బంది గ్రామానికి చేరుకొని బాలిక తల్లిదండ్రుల వివరాలు అడిగిన వారు సహకరించ పోవడంతో



తప్పతో పట్టించే సమాచారం ఇచ్చారు. బాలిక చదివిన పాఠశాల మంచి రికార్డ్స్ సేకరించి 24 8 2009లో జన్మకరించారు మైనర్ బాలిక అవడంతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రుల కౌన్సిలింగ్ చేసి వివాహాన్ని నిలిపివేశారు. బాలిక తల్లిదండ్రులు బంధువులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు.

## వడదెబ్బతో తస్మాత్ జాగ్రత్త : డాక్టర్ పద్మజ

రామగిరి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :
వడదెబ్బకు గురికాకుండా కార్మికులు జాగ్రత్తలు వహించాలని డాక్టర్ పద్మజ శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్జీ–3 ఏరియాలోని ఓసీపీ–2 ఉపరితల గనిలో శనివారం వైద్య–ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ఉద్యోగులకు ఆరోగ్య సంరక్షణతో పాటు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ మాట్లాడుతూ, ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బ ప్రమాదం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఉద్యోగులు ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మాంసాహారం, మద్యపానం, ధూమపానం



వంటి అలవాట్లకు దూరంగా ఉండటం ఆరోగ్యానికి మేలని చెప్పారు. అలాగే శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం, ఎక్కువగా నీరు తీసుకోవడం వంటి పలు ఆరోగ్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, ఇంచార్జ్ మేనేజర్ సంపత్ కుమార్, పిట్ సెక్రెటరీలు మంద సురేష్, రామిండ్ల మనోహర్, సేఫ్టీ అధికారి ఆసిఫ్ యాసిన్, సంక్షేమ అధికారులు ప్రీతి, కళ్యాణ్ తదితర అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు పోలీస్ అధికారుల విరాళాలు

ముస్తాబాద్, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి):
అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు విశేష సహాయం అందింది. తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సెల్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి రూ.10,000 చెక్కును అందజేశారు. అలాగే టి జి ఎస్ పి 17వ బెటాలియన్, సిరిసిల్లకు చెందిన అసిస్టెంట్ కమాండెంట్ జే. రామ్‌దాస్ రూ.5,000 సహాయం అందించారు. సమాజ సేవ పట్ల ఆసక్తి చూపుతూ ఫౌండేషన్‌కు తమ వంతు సహాయం అందించిన ఈ ఇద్దరు అధికారులకు అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.



# రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు...











- రాయిగూడెం 'ప్రజా దర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి
- న్యాయమైన సమస్య అయితే పరిష్కరించే బాధ్యత తనదేనని హామీ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో వినూత్నంగా చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని శనివారం రాయిగూడెం క్లస్టర్ పరిధిలో నిర్వహించారు. రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి పొంగులేటి ముఖాముఖి భేటీ అయ్యారు.

**- పారదర్శక పాలన - ప్రజల ముంగిటకే యంత్రాంగం**

గతంలో ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి సరైన వేదిక లేక ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు వింటున్నారని మంత్రి తెలిపారు. "ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతరం జరిగే ప్రక్రియ. మీ కష్టాలను వినే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది కాబట్టే ధైర్యంగా మీ మధ్యకు రాగలుగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

**- క్లస్టర్ల వారీగా.. క్షుణ్ణంగా పరిష్కారం**

ప్రజా దర్బార్‌ను కేవలం సభలా కాకుండా, ప్రతి పంచాయతీకి ఒక క్లాస్‌రూమ్ కేటాయించి అధికారులను కూర్చోబెట్టడం ద్వారా సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. స్పాట్‌లోనే పరిష్కరించే వీలున్న సమస్యలను వెంటనే తేల్చేయాలని, మిగిలిన వాటికి వారం, నెల, మూడు నెలల చొప్పున గడువు నిర్ణయించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

**- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి**

"రాజకీయాలు ఎన్నికల వరకే. గెలిచిన తర్వాత ప్రభుత్వం అందరిది. అడిగిన పని న్యాయమైనదైతే, ప్రజలకు ఉపయోగపడేదైతే తప్పకుండా పూర్తి చేస్తాం" అని మంత్రి వివరించారు. ఈ నియోజకవర్గంలో చేస్తున్న ఈ ప్రయోగం రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అమలు చేయడానికి ఒక నమూనాగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

**శాఖల వారీగా సమీక్షలు**

ఈనెల 27వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి సమస్యలను పారదర్శకంగా, వడివడిగా పరిష్కరించి ప్రజలకు మేలు చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

**- ప్రజల ఆశీస్సులే నా బలం**

"మీరు మనస్ఫూర్తిగా ఆశీర్వదించి నన్ను గెలిపించారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ కష్టాలను తీర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అసాధ్యమైన హామీలు నేను ఇవ్వను కానీ.. మీరు అడిగే సమస్య న్యాయమైనదైతే దాన్ని పూర్తి చేసే బాధ్యత నాది" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు.

## బిటిరోడ్డు నిర్మాణానికి
# 2కోట్ల 50లక్షలు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం





**చింతకాని ఏప్రిల్25 ప్రజాజ్యోతి ప్రతినిధి :**జగన్నాధపురం, నరసింహపురం, గ్రామ, రైతులు ప్రజలు మరియు చింతకాని మండల ప్రజానీకం, రైతులకు ప్రజలకు ఆనందదాయకమైన శుభవార్త ఎన్నో ఏళ్లుగా రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యను రెండు గ్రామాల రైతులు, ప్రజలు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్లిగా వారు స్పందించి రైతులకు,ప్రజాసేవ కొరకు రోడ్డు ని మంజూరు చేసారు.గత పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీనినిలబెట్టుకుంటూ ,మల్లు నందిని భట్టి విక్రమార్క ఈ పనికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ హామీని కార్యరూపం దాల్చేలా నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, హర్షం వ్యక్తం చేసిన జగన్నాధపురం, నరసింహపురం చింతకాని మండల గ్రామ ప్రజలు.జగన్నాధపురం గ్రామంలోని బీసీ కాలనీ.వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుండి నర్సిపురం రైల్వే అండర్ బ్రిడ్జి వరకు సుమారు రూ.2 కోట్లు 50 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎస్టిమేషన్ సిద్ధం చేస్తున్నారు. ఇది గ్రామ అభివృద్ధికి మరో కీలక అడుగు.రైతులు తమ పొలాలకు వెళ్లడానికి, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడానికి పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో రైతుల సౌకర్యార్థం నిర్మించ తలపెట్టిన నూతన రోడ్డు పనులను అధికారులు ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు వర్షాకాలంలో బురదమయంగా మారుతున్న దారి వల్ల , ట్రాక్టర్లు వెళ్లడం కష్టతరమవుతోందని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అధికారులు ఈ దారి పొడవునా పర్యటించి, రోడ్డు వెడల్పు మరియు కల్వర్టులు ఎక్కడ అవసరమో మ్యాపింగ్ చేశారు. ప్రత్యేక నిధులతో నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.పరిశీలన అనంతరం అధికారులు మాట్లాడుతూ.. "రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పొలాలకు వెళ్లే దారిని త్వరగా పూర్తి చేసి, రైతులకు రవాణా ఇబ్బందులు లేకుండా చేస్తాం. ఈ పరిశీలన నివేదికను ఉన్నతాధికారులకు పంపి, వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూస్తాం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో... ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నక శ్రీనివాసరావు, రైతులు తోటకూరి అప్పారావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న రమేష్, నరసింహపురం గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్,వార్డ్ సభ్యులు తోటకూర హరీష్, గమిడి శ్రీను,రైతులు బండి సైదేశ్వరావు,బండారుపల్లి మురళి, తోటకూరి సైదేశ్వరావు ,తన్నీరు పుల్లారావు, దొడ్డ అచ్చయ్య, మాజీ వార్డ్ సభ్యులు లంజపల్లి శ్రీను,. కర్రీ వెంకటేశ్వర్లు, అలవాల వెంకటేశ్వర్లు, అలవాల నాగేశ్వరరావు,గమిడి ప్రసాద్, గ్రామ పెద్దలు మరియు రైతులు, తదితరులు. పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను
# పరిశీలించిన సర్పంచ్ కంచం ద్రౌపది



**చింతకాని ఏప్రిల్25 ప్రజాజ్యోతి ప్రతినిధి :**మత్కేపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, ఎండ తీవ్రత దృశ్య కూలీలు పనిచేసే చోట టెంట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పనిచేయాలని తెలియజేయడం జరిగింది.ఈనాటి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ కంచం కోటేశ్వరరావు ,యూత్ సభ్యులు నర్సింశెట్టి చలమయ్య , ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూనివర్సిటీ
## ఈసీ మెంబర్ బలుసుపాటికి మట్టా ఘన సన్మానం



**సత్తుపల్లి ఏప్రిల్25(ప్రజా జ్యోతి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బలుసుపాటి వెంకటేశ్వరావును రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మాట్టా దయానంద్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ శనివారం ఘనంగా సన్మానించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో సన్మాన గ్రహీత డాక్టర్ బలుసుపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బలహీన వర్గాల బిడ్డకు, ఎంతో ప్రతిష్టాత్మకమైనటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా రావడానికి సహకరించినటువంటి గౌరవ సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో జన్మించారని తెలిపారు. ఎంతో నిబద్ధత, క్రమశిక్షణ తో చదువుకున్న నేను జేఎన్టీయూ యూనివర్సిటీ లో పి హెచ్ డి ని పూర్తి చేశాను అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం లో యూనివర్సిటీ నుంచి కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రెహానా కమల్,వైస్ చైర్మన్ సుమలత, మార్కెట్ కమిటీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, చైర్మన్ భాగం నీరజా చౌదరి, గాదె చెన్నారావు వాటి కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా పై హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలి

- నాలుగు రోజుల్లో పెండింగ్ తాగునీటి సమస్యలను పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ అంకిత్







**కొత్తగూడెం కలెక్టరేట్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** వేసవికాలంలో తాగునీటి కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హెల్ప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఐడీఓసీ కార్యాలయం నుండి నిర్వహించిన జూమ్ సమావేశం ద్వారా భద్రాచలం పి.ఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలెక్టర్ వేసవిలో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో తాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత ఎంపీడీవోలదేనని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి మండలం, గ్రామంలో బోర్‌వెల్లు, చేతి పంపులు వంటి ప్రత్యామ్నాయ వనరులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే చేపట్టాలని స్పష్టం చేశారు.మోటార్లలో లోపాలు తలెత్తినపుడు తక్షణమే మరమ్మతులు చేయడానికి అదనపు మోటార్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, గ్రామాల్లో చివరి దూర ప్రాంతాలకు కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్య తలెత్తిన వెంటనే గరిష్టంగా 24 గంటల్లోపు పరిష్కరించాలన్నారు, మున్సిపల్ కమిషనర్లు ప్రతి వార్డులో ఉదయం నీటి సరఫరా సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం మండలాల వారీగా తాగునీటి సమస్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో గుత్తికోయ హ్యాబిటేషన్లలో సమస్యలు అధికంగా ఉన్నాయని గుర్తించి, వాటికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాల్వంచలో 55, చర్లలో 54, దుమ్ముగూడెంలో 55 త్రాగునీటి సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల కార్యాచరణలో వాటిని ఎందుకు పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారా? ఇంకా పనులు పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు.నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేస్తూ, నాలుగు రోజుల్లోపే అన్ని త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని గట్టిగా ఆదేశించారు. రానున్న మూడు నెలలు అత్యంత కీలకమని , ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న తాగునీటి సమస్యలపై సమగ్ర నివేదికలు సమర్పించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

- బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోత్ కొండ
- అంగన్వాడీలో అన్నప్రాసన వేడుకలకు హాజరైన సర్పంచ్ దంపతులు





**బోనకల్ , ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి ఉపసర్పంచ్ కొండ అన్నారు. మధిర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బోనకల్ అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో సంయుక్తంగా అన్నప్రాసన వేడుకలు , ఈసీసీఈ డే కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరై చిన్నారులను దీవించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, ఈసీసీఈ డే, అక్షరాభ్యాసం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కొండ మాట్లాడుతూ... తల్లిపాలు వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పక పట్టించాలని, డబ్బా పాలు ,పోత పాలు పట్టించడం వలన శిశువు ఎదుగుదల లోపంతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. తల్లీబిడ్డల శ్రేయస్సుకు పోషకాహార వినియోగం ఎంత అవసరమో వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్స్ మిరియాల రమాదేవి, శిరీష, నాగమణి, రత్నకుమారి, అంగన్వాడి ఆయాలు,ఆశాలు పలువురు గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ, కారు ఢీ ఐదుగురికి తీవ్ర గాయాలు

- ఖమ్మంలోని శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ఈ ఘటన



**బోనకల్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** కారు, లారీ ఢీకొని ఐదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. బోనకల్ లో వైరా - జగ్గయ్యపేట ప్రధాన రహదారిలో బోనకల్ బ్రాంచ్ కెనాల్ వద్ద ఈ సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే ఏపీలోని గుంటూరుకు చెందిన గరికపాటి నవీన్, విజయ దంపతులతో పాటు నెమలికంటి దాసు, అశోక్, సుబాకర్ లు ఖమ్మంలోని ఓ పంక్షన్ హాల్ లో జరిగిన శుభాకార్యానికి ఇన్నోవా కారులో వచ్చారు. ఫంక్షన్ ముగించుకొని తిరుగు ప్రయాణంలో బోనకల్ బ్రాంచ్ కెనాల్ వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఐదుగురికి తీవ్ర గాయలయ్యాయి. వీరికి బోనకల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రథమ చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న మధిర సిఐ దొంగరి మధు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్నారు. క్షతగాత్రుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 108 వాహనాల ద్వార గాయపడ్డ బాధితులను ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభించిన డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 25,(ప్రజా జ్యోతి)** పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో గిరిజన క్రీడాకారుల కోసం సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడలలో రాణించే క్రీడాకారులు జీవితంలో అన్ని రంగాలలో కూడా విజయాలు సాధించగలరని ఆయన పేర్కొన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటిడిఓ చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ బి. గోపాల్ రావు, సర్పంచ్ వజ్జా రామకృష్ణ, ఏ ఎస్ ఓ నాగేశ్వర రావు,హెచ్ఎం చందు, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం
# చేసిన జగంధపురం గ్రామ సర్పంచ్

**చింతకాని ఏప్రిల్25 ప్రజాజ్యోతి** జగన్నాధపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో చలివేంద్రం రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేసిన గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న ఈ కార్యక్రమానికి. మత్తేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున. గ్రామ ఉపసర్పంచ్ అలవాల శ్రీదేవి. గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణమాచారి. వార్డు సభ్యుల తోటకూరి హరీష్ . గ్రామ పెద్దలు తోటకూరి నాగేశ్వరావు. తాళ్లూరి రమేష్. మండేపూడి కిషన్ రావు. మండేపూడి విజయ్. అలవాల నాగేశ్వరావు. గుడిపూడి నరసింహారావు. బండారుపల్లి రంగారావు. కాశీ మాల శ్రీను. గమ్మిడి ప్రసాద్. కాశీ మాల గోపి. కొండ. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# స్వీయ గణనకు సిద్ధం కావాలి

## జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ . రవి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25,(ప్రజా జ్యోతి): జనగణన–2027లో భాగంగా ఈనెల 26 నుంచి ప్రారంభమయ్యే స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్)ను జిల్లా ప్రజలు సద్వినియోగం




చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి చాహత్ బాజ్ పాయి ఆదేశాల మేరకు ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. ఆన్‌లైన్ లేదా ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ద్వారా ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం అధికారిక వెబ్‌సైట్‌లో లాగిన్ అయి, కుటుంబ పెద్ద వివరాలు నమోదు చేసి ఓటీపీ ద్వారా ధృవీకరించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా, గ్రామం, పిన్‌కోడ్ వంటి వివరాలతో పాటు గూగుల్ మ్యాప్‌లో నివాస స్థలాన్ని గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు.కుటుంబానికి సంబంధించిన సుమారు 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసిన తర్వాత వివరాలను మరోసారి పరిశీలించి సమర్పించవచ్చన్నారు. సమర్పణ అనంతరం 11 అంకెల ఐడి నెంబర్ లభిస్తుందని, దానిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. తరువాత ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్‌కు ఆ ఐడిని చూపిస్తే ధృవీకరణ పూర్తవుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వీయ గణనలో చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ రామ్ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేటి నుండి స్వీయ గణన ప్రారంభం

## ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు పోర్టల్ అందుబాటులో కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): నేటి నుంచి స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ప్రారంభమవుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. ఈ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు కొనసాగుతుందని వెల్లడించారు. జిల్లాలో మొత్తం 2006 హౌస్ లిస్ట్ బ్లాకులకు గాను 1773 మంది ఎన్యుమరేటర్లు, 306 మంది సూపర్వైజర్లు విధుల్లో పాల్గొంటున్నారు. దాదాపు 15 సంవత్సరాల



తర్వాత ఈ గణన ప్రక్రియ మళ్లీ నిర్వహించబడుతున్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం వికారాబాద్ జిల్లాలో 9,46,109 మంది జనాభా ఉన్నట్లు గుర్తుచేశారు. ప్రజలు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 వరకు వెబ్‌సైట్‌లో (https://se.census.gov.in) లాగిన్ అయ్యి స్వీయ నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నమోదు సమయంలో ఓటీపీ ద్వారా లాగిన్ అయ్యి 32 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. స్వీయ నమోదు చేసిన తర్వాత ఇంటికి వచ్చిన ఎన్యుమరేటర్‌కు తమ ఫోన్ నెంబర్ కి వచ్చిన ఎస్ ఇ ఐ డి ని తెలియజేయాలని సూచించారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా భద్రపరచబడుతుందని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు లేదా అదనపు జనగణన అధికారులను సంప్రదించాలని సూచించారు.

# తెలంగాణలో నేటి నుంచి సెల్ఫ్-ఎన్యుమరేషన్

మొదటిపేజీ తరువాయి..

ఇదేనని తెలిపారు. జనాభా లెక్కల సేకరణ వివరాలను ఆమె మీడియాకు వివరించారు. స్వాతంత్య్రం తర్వాత తొలిసారి కులగణన జరుగుతుండటం కూడా ఈసారి జనగణనలో ప్రత్యేకమని వివరించారు. ముఖ్యంగా




మొదటిసారిగా జనగణన ప్రక్రియలో ఈసారి సెల్ఫ్–ఎన్యుమరేషన్ ప్రక్రియ పాటిస్తున్నామని.. ప్రజలు నేరుగా జనగణనలో పాల్గొనేందుకు ఇది ఒక మంచి అవకాశమని ఆమె చెప్పారు. వెబ్ పోర్టల్ ద్వారా స్వచ్ఛందంగా జనగణనకు తమ వివరాలను అందించవచ్చని తెలిపారు. సెల్ఫ్–ఎన్యుమరేషన్ అనేది తప్పనిసరి కాదని.. కేవలం ప్రజలకు ఒక సౌలభ్యం మాత్రమేనన్నారు. తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటినీ లెక్కిస్తామని భారతీ హోళికెరి అన్నారు. ఆస్పత్రి, బడి, గుడి, గుడిసె, అద్దెభవనం ఇలా ఏదైనా జనగణన జరుగుతుందన్నారు. ' భవనంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటాం. 2027 ఫిబ్రవరిలో రెండో దశ మొదలయ్యేలోగా అంతా సిద్ధం చేస్తాం. రెండో దశలో 2027 ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమాచారం సేకరిస్తాం. ఇళ్ల గణన కోసం బ్లాకులుగా విభజించి ఎన్యుమరేటర్లను కేటాయిస్తాం. మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి మార్కు చేస్తారు. ప్రతి భవనంలో ఎన్ని ఇళ్లు ఉన్నాయనేది మార్కు చేస్తారని ఆమె పేర్కొన్నారు.

# ఏరోస్పేస్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

మొదటిపేజీ తరువాయి..

తొలి ప్రైవేట్ రాకెట్ తయారు చేసిన సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. రాకెట్ ను శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి లాంచ్ చేయనున్నారు. దీంతో సీఎం రేవంత్ జెండా ఊపి శ్రీహరి కోటకు పంపారు. హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన విక్రమ్–1 భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్. 2025 నవంబర్‌లో ఈ రాకెట్ ను ఆవిష్కరించారు. 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి తీసుకెళ్లగలదు దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం విశేషం. ఇది 3ఆ ప్రింటెడ్ ఇంజన్‌లను కలిగి ఉండి.. పూర్తిగా కార్బన్–÷బైర్ బాడీ రాకెట్. కార్బన్ ÷బైర్ వాడటం వలన ఇది తేలికగా, బలంగా ఉంటుంది. సుమారు 300 - 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టగలదు. 2026 లో త్వరలో అంతరిక్షంలోకి వెళ్లనుంది. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరు మీద ఈ రాకెట్‌కు 'విక్రమ్–1' అని పేరు పెట్టారు. ఇది పూర్తి స్వదేశీ సాంకేతికత తో, 100శాతం భారతదేశంలోనే తయారైంది.

ఈ సందర్భంగా ఏరోస్పేస్ రంగంలో తెలంగాణను ప్రపంచ స్థాయి హబ్‌గా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 2022లో తొలి ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించిన స్కైరూట్, అనతి కాలంలోనే ఆర్బిటల్ దశకు చేరుకోవడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాకెట్ తయారీలో హైదరాబాద్ పాత్రను కొనియాడుతూ, ఇది రాష్ట్ర అభివృద్ధికి ఒక మైలురాయి అని అభివర్ణించారు. తెలంగాణను 2047 నాటికి ఏరోస్పేస్ రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ రాకెట్ ప్రయోగం ఒక బలమైన పునాదిగా నిలవనుందన్నారు. బోయింగ్, ఎయిర్‌బస్, సాఫ్రాన్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్నాయని తెలిపారు. ప్రపంచ విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక దిగ్గజాల భాగస్వామ్యాల ద్వారా ఏరోస్పేస్ రంగం అవసరాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలపై తమ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని సీఎం రేవంత్



రెడ్డి తెలిపారు. అందుకు అవసరమైన విధానాలు, మౌలిక సదుపాయాలు, ప్రతిభతో స్కైరూట్ వంటి కంపెనీలకు మద్దతు ఇవ్వడానికి తమ ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు పాలిటెక్నిక్ కళాశాలలను తీసుకువస్తున్నట్లు సీఎం వెల్లడించారు. సీఎం ప్రణాళికపై స్కైరూట్ సీఈఓ పవన్ కుమార్ చందన సానుకూలంగా స్పందించారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత అని, స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యం కావడం తమ సంస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై ఏటా 1.08 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా, ఆశించిన ఫలితాలు రావడం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని సరిదిద్దేందుకు ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించామని, పాఠ్యప్రణాళికను పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా మారుస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

गृह मंत्रालय
भारत सरकार

మన జనాభా గణన - మన అభివృద్ధి
(జనాభా గణన 2027 - మొదటి దశ)

భారత ప్రభుత్వంచే నిర్వహించబడే ఇళ్ల జాబితా మరియు గృహ గణన ప్రక్రియ మీ రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతంలో ప్రారంభం కానుంది. దీనికి ముందు, మీ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో మీరే స్వయంగా పూరించడానికి 15 రోజుల పాటు ప్రత్యేక సదుపాయం కల్పించబడింది.







స్వయంగా వివరాల నమోదు
సులభమైన మరియు సురక్షితమైన డిజిటల్ సదుపాయం

వివరాలను స్వయంగా నమోదు చేయడం ఎలా?

- అధికారిక పోర్టల్ (se.census.gov.in) సందర్శించండి
- మీ మొబైల్ నంబర్‌కు వచ్చే OTP ద్వారా లాగిన్ అవ్వండి
- మీ రాష్ట్రం, జిల్లా మరియు స్థానిక వివరాలను ఎంచుకోండి
- డిజిటల్ మ్యాప్‌లో మీ ఇంటి స్థానాన్ని గుర్తించండి
- మీ ఇల్లు మరియు కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని పూరించండి
- సమర్పించిన తర్వాత మీకు ఒక SE ID లభిస్తుంది
- ఆ SE ID ని భద్రంగా ఉంచుకోండి
- గణన అధికారి మీ ఇంటికి వచ్చినప్పుడు ఆ SE IDని వారికి అందించండి
- గణన అధికారి మీ సమాచారాన్ని ధృవీకరిస్తారు

దీని ప్రయోజనాలు:
- సమయం ఆదా అవుతుంది.
- ఖచ్చితమైన సమాచారం
- వేగంగా డేటా ప్రాసెసింగ్

గుర్తుంచుకోండి: స్వయంగా వివరాల నమోదు అనేది ఒక ప్రత్యేక సదుపాయం
ఒకవేళ మీరు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయలేకపోతే ఆందోళన చెందకండి;
నిర్ణీత సమయంలో గణన అధికారి తప్పనిసరిగా మీ ఇంటిని సందర్శించి వివరాలను సేకరిస్తారు.
మీ సమాచారం అంతా పూర్తిగా గోప్యంగా మరియు సురక్షితంగా ఉంచబడుతుంది.

తెలంగాణ
స్వయంగా వివరాల నమోదు
26 ఏప్రిల్ - 10 మే
ఇళ్ల జాబితా నమోదు
11 మే - 9 జూన్

CBC 19108/13/0074/2627

జనాభా గణనలో పాల్గొని మన బాధ్యతను నెరవేరుద్దాం.
CensusIndia2027

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967